www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 186 | ఆదివారం 3, మార్చి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# 195 మందితో బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా




2లో

మల్కాజ్‌గిరి నుంచి ఈటల రాజేందర్.. బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదల



# అంగన్‌వాడీలకు సొంత భవనాలు

- గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు
- పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా చూడాలి
- మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలి
- మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

2లో



మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ భారీ నష్టానికి.. సమాధానం చెప్పాలి.. మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం ప్రాజెక్ట్ భారీ నష్టానికి కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథనిలో గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్లును మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలో ఉండగా ఎందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ రక్షణ, మరమ్మత్తుల కోసం చర్యలు చేపట్టలేదో కేటీఆర్ ప్రజలకు చెప్పాలన్నారు. నాడు ప్రాజెక్టు రక్షణ విస్మరించి, నేడు రాజకీయంగా మన ప్రభుత్వంపై బురదజల్లేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వెళ్లడాన్ని ప్రజల గమనిస్తున్నారన్నారు. ప్రాజెక్ట్ సందర్శనలో కనీసం భూ నిర్వాసితుల సమస్యలపై మాట్లాడకపోవడం విచారకరమన్నారు.

# టీఎంసీ అంటే 'తూ, మైన్ ఔర్ కరప్షన్': ప్రధాని మోదీ



**పశ్చిమబెంగాల్,అక్షిత ప్రతినిధి :**

పశ్చిమబెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అవినీతిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. నదియా జిల్లాలోని క్రిష్ణనగర్‌లో శనివారం జరిగిన విజయ సంకల్ప సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన టీఎంసీ అంటే 'తూ, మైన్ ఔర్ కరప్షన్ (నువ్వు, నేను ఇంకా అవినీతి)' అని అభివర్ణించారు. సభకు వచ్చిన మిమ్మల్నందరినీ చూస్తుంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 400కు పైగా లోక్‌సభ స్థానాలు గెలువడం ఖాయమని పిస్తోందని అన్నారు. అదేవిధంగా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 42 సీట్లకు 42 సీట్లు గెలువాలని ప్రధాని మోదీ రాష్ట్ర బీజేపీ నాయకత్వానికి లక్ష్యం నిర్దేశించారు. రాష్ట్ర బీజేపీ కలిసికట్టుగా పనిచేసి లోక్‌సభ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని పిలుపునిచ్చారు. అరాచకాలు, వారసత్వ రాజకీయాలు, విధ్వంసాలకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పర్యాయపదమని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే సందేశ్‌ఖాలి ఉదంతాన్ని ప్రధాని మోదీ లేవనెత్తారు. రాష్ట్రంలో మహిళలకు అండగా నిలువాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన నిందితులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు.



## ఆ సంప్రదాయాన్ని సీఎం రేవంత్ పాటిస్తే బాగుంటుంది...

4, 5 తేదీలో ప్రధాని పర్యటన
ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలుంటాయి
గవర్నర్, సీఎం, అధికారులు స్వాగతం పలకటం సంప్రదాయం...
బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి

వార్త 2లో



## యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తాం: మంత్రి కోమటిరెడ్డి

వార్త 2లో



# పారిశ్రామికవేత్తలకు తెలంగాణ భూతల స్వర్గం..

2లో

- మహిళలను మహాలక్ష్మిగా చూసే ప్రభుత్వం మాది..
- డెయిరీ పరిశ్రమలు స్థాపించండి..
- వ్యవసాయ అనుబంధ సంస్థలకు ఉజ్వల భవిష్యత్ ..
- మూసీనది పొంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి..
- గ్రానైట్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం..
- ఉప ముఖ్యమంత్రి భట్టి



వార్త 2లో

## బెంగళూరు కేఫ్‌లో బాంబ్ బ్లాస్ట్.. ఢిల్లీలో పోలీసులు హై అలర్ట్

## ఇందిరమ్మ ఇండ్ల పథకంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశం..!



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ సర్కారు ప్రారంభించనున్నది. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇండ్లు లేని అర్హులందరికీ పథకాన్ని వర్తింపజేయాలని.. అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు. పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి నిర్మాణానికి రూ. 5లక్షలు ఆర్థిక సాయం చేయనున్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ. 5లక్షలు అందించనున్నారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై అధికారులతో సీఎం సమీక్షించారు. సమావేశంలో సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ విచారణ చేపట్టాల్సిందే..

### బండి సంజయ్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

లోసుగులను అడ్డం పెట్టుకొని, అధికారుల అండతో కోట్ల విలువచేసే భూమిని గత పాలకులు కొట్టేశారు. ధరణి పోర్టల్‌ను పావుగా వాడుకున్నారు. రంగారెడ్డి జిల్లాలో గల వట్టివాగు లపల్లిలో 63 మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కలిసి కొనుగోలు చేసిన 8 ఎకరాల భూమిని అప్పటి సీఎం కేసీఆర్ బంధువులు రాబంధుల్లా లాక్కున్నారు. దినపత్రిక శనివారం నాడు ప్రత్యేక కథనం రాసింది. ఉద్యోగులకు ఆ భూమి ఎందుకు రిజిస్ట్రేషన్ కాలేదు..? లే అవుట్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదు..? భూదాన్ భూమి అని ఎలా చూపారు..? గత ప్రభుత్వంలో పెద్ద తలకాయ ఆ భూమిని ఎలా చేజిక్కించుకున్నారో సవివరంగా కథనం రాసింది. ఆ కథనం అక్షర సత్యం అంటున్నారు భారతీయ జనతా పార్టీ నేత, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

# ఆ సంప్రదాయాన్ని సీఎం రేవంత్ పాటిస్తే బాగుంటుంది...

## 4, 5 తేదీలో ప్రధాని పర్యటన
## ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలుంటాయి
## గవర్నర్, సీఎం, అధికారులు స్వాగతం పలకటం సంప్రదాయం...
## బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెల 4, 5 తేదీలో ప్రధాని పర్యటన సాగనుంది. ప్రధాని పర్యటనపై తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలుంటాయని తెలిపారు. ప్రధాని రాష్ట్రానికొస్తే.. గవర్నర్, సీఎం, అధికారులు స్వాగతం పలకటం సంప్రదాయమని.. అయితే ఈ సంప్రదాయాన్ని మాజీ సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని మండిపడ్డారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి స్వాగతం పలకాలని కోరుకుంటున్నానని... వస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. ఎల్లుండి (మార్చి 4) రాష్ట్రానికి పీఎం మోదీ వస్తున్నారని తెలిపారు. 4న ఆదిలాబాద్‌లో 6వేల 600కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి.. బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. 5న సంగారెడ్డిలో 9వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు.. బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారన్నారు.

### మేడిగడ్డపై..

మేడిగడ్డకు అందరి కంటే ముందు తామే వెళ్లామని... మేడిగడ్డపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ సరైనదే అని చెప్పుకొచ్చారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్‌ను పొలిటికల్ రిపోర్ట్ అంటూ బీఆర్ఎస్ చేసిన కామెంట్స్‌ను కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.

# యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తాం: మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి పేరును మారుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. యాదాద్రి పేరును గతంలో ఉన్న యాదగిరి గుట్టగా మార్పుచేస్తామని చెప్పారు. దీనికి సంబంధించి త్వరలోనే జీవో ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రకటన చేసిన విషయం తెలిసిందే. తాజాగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో యాదాద్రి పేరుమార్పుపై స్పందించారు. భువనగిరి నుంచి పోటీ చేయమని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి చెప్పానన్నా రు. భువనగిరి, నల్లగొండ, ఖమ్మం పార్లమెంట్ స్థానాల్లో దక్షిణ భారతదేశంలోనే భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కంటే రాహుల్ అత్యధిక ఓట్లతో గెలుస్తారని చెప్పారు.

# బెంగళూరు కేఫ్‌లో బాంబ్ బ్లాస్ట్.. ఢిల్లీలో పోలీసులు హై అలర్ట్

**కర్ణాటక, అక్షిత ప్రతినిధి :**

కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రెస్టారెంట్ రామేశ్వరం కేఫ్‌లో శుక్రవారం బాంబ్ బ్లాస్ట్ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుడులో మొత్తం 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుడు నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరంలో భద్రతను పెంచారు. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ఎయిర్‌పోర్ట్ సహా ఇతర రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ముఖ్య ంగా ఢిల్లీ మార్కెట్‌లో నిఘా పెంచాలని జిల్లాల పోలీసు ఉన్నతాధి కారులను ఆదేశించినట్లు చెప్పారు. మార్కెట్ అసోసియేషన్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లను సంప్రదించాలని కోరారు. మరోవైపు మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. అదేవిధంగా బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, బాంబు డిటెక్షన్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బెంగళూరులో బాంబు పేలుడుతో హైదరాబాద్ పోలీసులు సైతం అలర్ట్ అయ్యారు. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ఇతర రద్దీ ప్రాంతాలలో శుక్రవారం సాయంత్రం నుంచి వాహనాల తనిఖీలు నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. బాంబ్‌స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. కాగా, బెంగళూరులోని ప్రముఖ రెస్టారెంట్ రామేశ్వరం కేఫ్‌లో శుక్రవారం భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 10 మంది తీవ్రంగా గాయపడ్డారు.మధ్యాహ్నం 12.30 గంటలకు పేలుడు జరిగింది. ఎన్ఐఏ, బాంబ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. ఐఈడీ పరికరాల్ని ఉపయోగించి పేలుడుకు పాల్పడినట్లు సమాచారం.కేఫ్‌లోకి బ్యాగ్‌తో వెళ్తున్న ఓ అనుమానాస్పద వ్యక్తికి సీసీటీవీకి చిక్కాడు. పేలుడు జరగడానికి ముందు ఆ అనుమానాస్పద వ్యక్తి కేఫ్‌లో బ్యాగ్ పెట్టి వెళ్లినట్లు గుర్తించారు. అనుమానితుడితో ఉన్న మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. బెంగుళూరు పోలీసులు అతన్ని విచారిస్తున్నారు. ప్రధాన అనుమానితుడి ఫేస్ మాత్రం మాస్క్‌తో కప్పి ఉన్నది. అతడు క్యాప్ ధరించాడు. ప్లేట్‌లో ఇడ్లీ తీసుకెళ్తున్నట్లు కూడా కేఫ్‌లో ఉన్న కెమెరాలకు చిక్కాడతను.

# గురుకుల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన బుచ్చి కృష్ణ

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని అంగడి రాయచూరు గ్రామానికి చెందిన బుచ్చి కృష్ణ గురుకుల టీజీటీ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఈయన పేదరికంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన బుచ్చి పెంటప్ప, బుచ్చి పకీరమ్మ, దంపతులకు పెద్ద కుమారుడు కిష్టప్ప ఈయన గురుకులల్లో ఉద్యోగం సాధించడానికి పట్టుదల సహనం ఓర్పు తన జీవితంలో నిజజీవితంలోజరిగింది. ఆర్థిక ఇబ్బందులే తన విజయానికి మూలం అని ఏతువాద బావ జాలం అంబేద్కర్ సిద్ధాంతమే నేటి జీవిత చరిత్ర నాది నా జీవితమే అంబేద్కర్ అడుగుజాడలు తనకు ఆదర్శమని చెప్పుకున్నాడు.



# పారిశ్రామికవేత్తలకు తెలంగాణ భూతల స్వర్గం..

## మహిళలను మహాలక్ష్మిగా చూసే ప్రభుత్వం మాది..
## డెయిరీ పరిశ్రమలు స్థాపించండి..
## వ్యవసాయ అనుబంధ సంస్థలకు ఉజ్వల భవిష్యత్ ..
## మూసీనది పరివాహక ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి..
## గ్రానైట్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం..
## ఉప ముఖ్యమంత్రి భట్టి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



పారిశ్రామికవేత్తలకు తెలంగాణ రాష్ట్రం భూతల స్వర్గం అని తెలిపారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. దేశంలో ఎక్కడా లేని మౌలిక వసతుల కల్పనకు మంచి వాతావరణం తెలంగాణ రాష్ట్రంలో నెలకొందన్నారు. రకరకాల ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడి ఆరోగ్యాన్ని బాగు చేసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ అంటేనే నా రాష్ట్రం.. నా ఊరు అన్న భావన ఇక్కడ కలుగుతుందన్నారు. ప్రపంచానికి అద్భుతమైన మానవ వనరులను అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం అన్నారు. హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఇవాళ జరిగిన సిఐఐ తెలంగాణ స్టేట్ అన్యువల్ మీటింగ్ 2023-24 కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీలు ఇవ్వడంతో పాటు పూర్తి సహకారం అందించడానికి సంసిద్ధతగా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

### మహిళలను మహాలక్ష్మిగా చూసే ప్రభుత్వం మాది..

తెలంగాణలోని మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మిగా చూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో మహాలక్ష్మి పథకం కింద మహిళలు అందిస్తున్న ఉచిత బస్సు రవాణాను ఇప్పటి వరకు 18.50 కోట్ల మంది మహిళలకు జీరో టికెట్స్ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కొత్త ఇండస్ట్రీ పార్కుల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు మా ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

### డెయిరీ పరిశ్రమలు స్థాపించండి..

రాష్ట్రంలో పాల ఉత్పత్తికి వినియోగం మధ్యన చాలా గ్యాప్ ఉందని, దీంతో డెయిరీ ని డెవలప్ కు తెలంగాణాలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్వచ్ఛమైన పాలను అందించగలిగే విధంగా డెయిరీ ఇండస్ట్రీని ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్తుకు మేలు చేసిన వారం అవుతామని తెలిపారు. అత్యధిక ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అనువుగా ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు.

### వ్యవసాయ అనుబంధ సంస్థలకు ఉజ్వల భవిష్యత్ ..

మొక్కజొన్న, టమాట, మిర్చి, పత్తి తదితర వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు చేయడంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు. వాణిజ్య పంటల ఉత్పత్తి ద్వారా రైతులు ఆర్థికంగా బలపడటంతో పాటు పరిశ్రమల యజమానులు సైతం ఆదాయం పొందవచ్చన్నారు. గోదావరి కృష్ణ నదులను మూసీకి అనుసంధానం చేసి స్వచ్ఛమైన నీరు పారే విధంగా మూసీ ప్రక్షాళన చేయబోతున్నామన్నారు.

### మూసీనది పరివాహక ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి..

మూసీ పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్, చిల్డ్రన్ పార్క్, ఫ్లై ఓవర్స్, ఎంటర్టైన్మెంట్, బోటింగ్ తదితర ఎసెట్స్ ను పిపిపి మోడల్ లో అభివృద్ధి చేయనున్నామని భట్టి చెప్పారు. గత ప్రభుత్వ చర్యలతో మూసీ రివర్ డ్రైనేజీగా మారిందన్నారు. ఔటర్ రింగు రోడ్డు రీజనల్ రింగ్ రోడ్ మధ్యన అనేక క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో ఫార్మాసిటీని ఒకే చోట ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని రద్దుచేసి 3000ఎకరాల్లో అనేక చోట్ల ఫార్మా విలేజ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

### గ్రానైట్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం..

ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన టెక్స్టైల్ గ్రానైట్ ఐటి సెక్టార్ మైన్ తదితర క్లస్టర్లను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. పెరిగిన ధరలతో హైదరాబాదులో సామాన్యులు పేద మధ్యతరగతి ప్రజలు ఇంటి స్థలం కొనే పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వాలు హైదరాబాదులోని బర్కత్ పుర, ఎస్ ఆర్ నగర్, కూకట్ పల్లిలో హౌసింగ్ బోర్డ్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేసినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం శాటిలైట్ టౌన్ షిప్స్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

# అంగన్‌వాడీలకు సొంత భవనాలు

## గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు
## పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా చూడాలి
## మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలి
## మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశించారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. మొదటి ప్రాధాన్యత గా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రి సీతక్క , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు హాజరయ్యారు.

# మాజీ ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

బీజేపీ సీనియర్ నాయకులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ను పుట్టినరోజు సందర్భంగా గౌడ సంఘం నాయకులు గౌడ సేన జాతీయ అధ్యక్షులు పరిటాల రవి, జై గౌడ రాష్ట్ర కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్,శనివారం భువనగిరి యమ్ యన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శాలువలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మా ఊరికి నిల్లేవి...?



**నంగునూర్, అక్షిత ప్రతినిది:**

సిద్దన్నపేట గ్రామంలో రైతులు నీళ్ల కోసం రాస్తారోకో చేశారు. రంగనాయక సాగర్ కాలువ నుండి సిద్దన్నపేట గ్రామంలో ఎర్రకుట చెరువు నిండాలని అదేవిధంగా ఇప్పల కుంట చెరువు నిండాలని రైతులు ధర్నా దిగారు డిఇ చంద్రశేఖర్ రైతులకు రెండు మూడు రోజులలో చెరువులు నీంపుతమని హామి ఇచ్చడు. ఈ కార్యక్రమం లో ఏఈ రాజు రైతులు బంక మైపలు కొలుపల ఆంజనేయులు బొలు రవి వస్తాల బాబురావు వస్తాదుల సంపత్ బెదురు భాస్కర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# 195 మందితో బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే 195 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను బీజేపీ శనివారం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచి పోటీ చేయనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా గాంధీ నగర్ నుంచి బరిలో నిలవనున్నారు. యూపీలోని లక్నో నుంచి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమేథి నుంచి మరోసారి స్మృతి ఇరానీ బరిలో దిగనున్నారు. గతంలో రాజ్యసభకు ఎన్నికైన ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ గుజరాత్‌లోని పోర్ బందర్ నుంచి పోటీ చేయనున్నారు. ఢిల్లీ నుంచి ప్రవీణ్ ఖండేల్వాల్, మనోజ్ తివారీ, సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్ బరిలో నిలవనున్నారు. జ్యోతిరాదిత్య సింధియా మధ్యప్రదేశ్‌లోని గుణ స్థానం నుంచి, రాజ్యసభ ఎంపీ భూపేందర్ యాదవ్ అళ్వార్ నుంచి లోక్‌సభ ఎన్నికల పోరులో దిగనున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను విదిశ నుంచి లోక్‌సభ బరిలో నిలిపారు. ఇక తొలి జాబితాలో 34 మంది కేంద్ర మంత్రులకు అవకాశం లభించగా 28 మంది మహిళలకు చోటు దక్కింది. ఇద్దరు మాజీ సీఎంలకు అవకాశం కల్పించారు. 57 మంది ఓబీసీలకు తొలి జాబితాలో స్థానం కల్పించారు. తొలి జాబితాలో యువతకు 47 స్థానాలు, ఎస్సీలకు 27, ఎస్టీలకు 18 స్థానాలను కేటాయించామని పార్టీ నేత వినోద్ తావ్డే తెలిపారు. కీలక యూపీ నుంచి 51 మంది అభ్యర్థులను తొలి జాబితాలో ప్రకటించారు. పశ్చిమ బెంగాల్ నుంచి 20 మంది, ఢిల్లీ నుంచి బరిలో నిలిచే 5గురి పేర్లను తొలి జాబితాలో వెల్లడించారు. ఇక తెలంగాణ నుంచి 9 మంది ఎంపీ అభ్యర్థులకు తొలి జాబితాలో చోటు దక్కింది.

## మల్కాజ్‌గిరి నుంచి ఈటల రాజేందర్..
## బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ శనివారం తొలి విడత అభ్యర్థులను ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ ప్రధాన కార్యదర్శి జాబితాను ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రకటించా రు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లే లక్ష్యంగా పని చేయనున్నట్లు వినోద్ తావ్డే పేర్కొన్నారు. 195 లోక్‌సభ స్థానాలకు తొలి జాబితా ప్రకటించిన బీజేపీ.. ఇందులో తెలంగాణ నుంచి తొమ్మిది మందికి అవకాశం దక్కింది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు అవకాశం కల్పించింది. మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, హైదరాబాద్ మాధవీలత, భువనగిరి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ భరత్ ప్రసాద్, జహీరాబాద్ బీబీ పాటిల్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అవకాశం కల్పించింది.

# మార్చి 5న మహిళలకు ఆటల పోటీలు

**ఆదిలాబాద్,అక్షిత ప్రతినిది:**

ఈనెల జరుగు ఉమెన్స్ డే ను పురస్కరించుకొని మహిళలందరికీ ఆటల పోటీలు నిర్వహిస్తామని మందమర్రి ఏరియా సేవ అధ్యక్షురాలు ఏ. సవిత మనోహర్ తెలిపారు. శనివారం ఆమె మందమర్రి ఏరియా సిఈఆర్ క్లబ్ లో సింగరేణి సేవా సమితి సభ్యులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి మహి ళలకు వృత్తి శిక్షణా, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నార ని అన్నారు.

# గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





**- యాదాద్రిభువనగిరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఐ.శ్రీనాథ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఐ.శ్రీనాథ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గృహ జ్యోతి పథకం ద్వారా మంజూరైన ఉచిత విద్యుత్ జీరో బిల్లును వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ జ్యోతి జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, జాబితాలో పేర్లు రానివారి కోసం ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలు రూపొందిస్తున్నదని తెలిపారు. గృహజ్యోతి పథకానికి కావాల్సిన పత్రాలు ఉండి జీరోబిల్లు రానివారు సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లుతో ప్రజాపాలన పోర్టల్ లో సరైన వివరాలు నమోదు చేసి రసీదును పొంది ఎలక్ట్రిసిటీ ఏఈ కార్యాలయంలో, రెవిన్యూ కార్యాలయంలో ఇచ్చినచో విద్యుత్ బిల్లును సవరించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆయన వెంట చౌటుప్పల్ డిఈ బి.విజయభాస్కర్ రెడ్డి, ఏడిఈ నరేశ్ కుమార్ రెడ్డి ,ఏఈ జోగుల నరసింహ, ఏఏఓ మోసిన్, జేఏఓ పి.శ్రీనివాస్ , సిబ్బంది పీ వేణు, ఎండి చాంద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ప్రిన్సిపాల్ డా,రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన డా,శేషు



**వరంగల్,అక్షిత బ్యూరో :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పుల్లా రమేష్ కి ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ మాట్లాడుతూ అధ్యాపకులందరి సహకారంతో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రతిష్టను నిలబెట్టడానికి ప్రయత్నిస్తానని తెలియజేసినారు నా పరిధి మేరకు విద్యార్థులకు మంచి బోధన అందించడానికి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనేక సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలపై కళాశాలను ఒక చర్చా వేదికగా మార్చటానికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు.

## వరంగల్ ఆటోనగర్ లో కరెంట్ షాక్ ఇద్దరికీ గాయాలు



**వరంగల్, అక్షిత బ్యూరో**

ఆటోనగర్ లోని ఓ సర్వీసింగ్ సెంటర్లో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరూ కూలీలకు తీవ్ర గాయాలు.లారీ శుభ్రం చేస్తున్న క్రమంలో లారీకి హై టెన్షన్ వైరు తగిలి గాయాలు బాధితులు కరీమాబాద్ కు చెందిన వారిగా గుర్తింపు.ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక మట్టేవాడ పోలీసులుచికిత్స కోసం బాధితులను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు.

## దరఖాస్తులు ఆహ్వానం...జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

2024-25 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (రామంతపూర్ మరియు బేగంపేట) యందు 1వ తరగతి (డేస్ కాలర్) యందు ప్రవేశం కొరకు గిరిజన లంబాడ, ఎరుకల విద్యార్థిని/ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థిని , విద్యార్థులు తేదీ.4.3.2024 నుండి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం సూర్యపేట యందు ఉచితంగా దరఖాస్తులు పొంది చివరి తేదీ 11/3/2024 సాయంత్రం 5 గంటల లోగా వివరాలు నమోదు చేసి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆ తదుపరి వచ్చిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలో తీసుకొనబడవని పేర్కొన్నారు. తేదీ 14.03.2024 ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా అట్టి విద్యార్థిని/ విద్యార్థులను ఎంపిక చేయబడును. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తేదీ.01.06.2017 నుండి 31.05.2018 మధ్యకాలంలో జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. పిల్లల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము అర్బన్ లో రూ.2,00,000/- అలాగే రూరల్ లో రూ.1,50,000/- లకు మించరాదని తెలిపారు. నివాస ధ్రువీకరణ పత్రములు సంబంధిత తహసిల్దార్ నుండి పొంది ఉండాలని తెలిపారు. పుట్టిన తేది ధృవీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ బోర్డ్, తహసిల్దార్ కార్యాలయాలచే పొంది ఉండాలని కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రములు మీ సేవ ద్వారా పొంది ఉండాలని అలాగే.ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు సమర్పించాలని ఇతర పూర్తి వివరాలు కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం యందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భర్తీ చేసిన గురుకుల టిజిటి పోస్టుల పరీక్ష ఫలితాలలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాదపాక సైదులు %ం/శీ% గోపాల్ నరసమ్మ దంపతుల చిన్న కుమారుడు పేదరికంలో జీవిస్తూ కష్టపడి చదివి తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని కుటుంబానికి ఊరి ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు గురుకుల టీజీటీ ఫిజిక్స్ విభాగంలో పోస్ట్ కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ముందంకు వెళ్లి ప్రతినిత్యం అంకితభావంతో కష్టపడి రానిక ప్రకారం చదివి విజయం సాధించానని ఆయన తెలియజేశారు.

## మాజీ క్రిస్టియన్ ఎమ్మెల్సీ డి. రాజేశ్వర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిషప్ దుర్గం ప్రభాకార్. బి. యస్. రూబెన్

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ హిమాయత్ నగర్ నందు తన నివాసంలో మాజీ క్రిస్టియన్ ఎమ్మెల్సీ. తెలంగాణ రాష్ట్ర తొలి క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డి. రాజేశ్వర్ రావుకు పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ బి. యస్ రూబెన్ లు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్తులో శ్రీపాదరావు జయంతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యఅతిథి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిబిఎల్ఆర్ మాజీ స్పీకర్ దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యకమములో మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ అమరావతి సైదులు ,ఎంపీటీసీలు ఇజ్రాయిల్,అరుణ, వి.రత్నకుమారి, సుజాత, వెంకటరమణ, వెంకటమ్మ, పద్మ, ఆకుమర్తి గణేశ్, కలమ్మ, దర్మ, వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సుజాత, టి.సైదులు, కొ ఆప్షన్ బాషామియా, ఎంపీడీఓ యం.శేషగిరిశర్మ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, ఎంఇఓ ఎం.బాలాజీనాయక్, పపిఆర్ ఎఇ సిహెచ్.ఆదినారాయణ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సిహెచ్.భరద్వాజ్, మండల అన్నీ శాఖల అదికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాద రావు.




**శాసనసభకు వన్నె తెచ్చిన నాయకుడు.**

**సర్పంచ్ నుండి స్పీకర్ గా ఎదిగిన మహానేత.**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాదరావు.జయంతి వేడుకలను కలెక్టర్ కాన్ఫిరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్.పి. రాజేష్ మీనా తో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు న్యాయువాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారాని , తన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవాపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైనారని అన్నారు. 1984 ఎన్నికలలో మొదటి సారి మంథని నుండి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రావు ప్రజల మన్ననులు ఎన్నో పొందారని అన్నారు. శాసన సభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవిని అధిష్టించి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారాన్ని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడినారు. ఒక ప్రక్క స్పీకర్ గా విధులు నిర్వహిస్తూ తన మంథని నియోజకవర్గ అభివృద్ధిని అన్ని రంగాలలో ముందు ఉంచారని పేర్కొన్నారు.1994 లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే1999 ఏప్రియల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారం వెళ్లి వచ్చే అటవీ మార్గంలో ఆయన మృత్యువు నక్సల్స్ రూపంలో విగత జీవిని చేసిందని ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.అదికారులు మహనీయుని గురించి క్రింది స్థాయి సిబ్బందికి కూడ తేలపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈవో. వి వి అప్పారావు, డి ఆర్ డి ఓ. పి డి మధుసూదన్ రాజు, డి టి డి ఓ.శంకర్, డీఈవో.ఆశోక్, జియం ఇండస్టిస్ సితారాం, డియస్ఓ మోహన్ బాబు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపాలి.

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్న ప్రధాన సమస్యలైన జీవో నెంబర్ 2 లో ఉన్న అడక్వసి అనే పదాన్ని తొలగించి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని మరియు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయడానికి సంబంధించిన జీవో నెంబర్ 342 ను పూర్తిస్థాయిలో అమలు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుట అవకాశం కల్పించాలని ఇట్టి సమస్యలను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రస్తుత బాహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు దర్శనం వెంకన్న సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అయోధ్య సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు రామ్మోహన్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు నల్లగొండ జిల్లా నాయకులు ఎర్రోళ్ల యాదగిరి యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కోశాధికారి జోగు రాంచంద్రం ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘ%శీ% రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు స్థానిక భువనగిరి ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ, సింగిల్విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి కలిసి శాలువా కప్పి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కూరి బిక్షపతి, కోమ్ము యాదయ్య, ఏలురి రవి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, సుర్వి హరిబాబు, శుభకోటి శశికృష్ణమాచారి, నూకల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడుని కోల్పోవడం బాధాకరం...డాక్టర్ చెరుకు సుధాకర్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలో ని లక్ష్మాపురం గ్రామానికి చెందిన గడ్డం స్వామి అనే ఉద్యమకారుడు ఇటివల కాలంలో మరణించడం బాధాకరమని స్వామి మరణం తీరని లోటని ఆయన సంతాప సభలో మాట్లాడుతూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు సామాజికవేత్త ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ చెరుకు సుధాకర్ శనివారం లక్ష్మాపురం గ్రామంలో గడ్డం స్వామి సంతాప సభలో మాట్లాడుతూ అన్నారు ఉద్యమకారుడు గడ్డం స్వామి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విరోచితమైన పోరాటాలు చేసిన వ్యక్తిని డాక్టర్ చెరుకు సుధాకర్ కొనియాడారు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు ఎస్కే చాందు ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్..సురేష్ గడ్డం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# తృణమూల్ అరాచక పర్వం

ఒకప్పుడు సంఘ సంస్కరణకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి, అభ్యుదయ ఆలోచనల వరవడికీ పేరెన్నిక గన్న పశ్చిమ బెంగాల్ ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ ఏలుబడిలో అరాచక పర్వానికి కేరాఫ్ అడ్రసుగా మారిపోయింది. రాజకీయ ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేయడం, ఆస్తులు తగలబెట్టడంబీ హత్యలకు, అత్యాచారాలకూ పాల్పడడం తృణమూల్ గూండాలకు నిత్యకృత్యం అయిపోయింది! ఈ అమానుష కాండను అడ్డుకోవాల్సిన పోలీసు వ్యవస్థ నిర్లజ్జగా ఆ రౌడీల అడుగులకు మడుగులొత్తుతోంది. బరితెగిస్తున్న గూండాలకు రక్షణ కల్పించి, బాధితులపైనా,



బాధితులకు అండగా నిలబడుతున్న వామపక్ష నాయకులూ, కార్యకర్తలపైనా తప్పుడు కేసులు బనాయిస్తోంది.గత కొద్దికాలంగా సందేశ్ ఖలీ ప్రాంతంలో అధికార పార్టీ ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. షాజహాన్ అనే తృణమూల్ నాయకుడు ఇష్టారాజ్యంగా వ్యవహరించటం, అతడికి జోడీగా శిబు హజ్రా, ఉత్తమ్ సర్దార్ అనే తైనాతీలు చెలరేగిపోవడం సామాన్య జనానికి కంటకప్రాయంగా మారింది. వామపక్ష ప్రభుత్వం గతంలో పేదలకు పంచిన భూములను తృణమూల్ గూండాలు బలవంతంగా లాక్కున్నారు. అడ్డు చెప్పినవారిపై అత్యంత దారుణంగా దాడులు చేశారు. మహిళలను, యువతులను చెరబట్టారు. వారి పార్టీ కార్యాలయాల్లో బంధించి, తుపాకులతో బెదిరించి, పాశవికంగా అత్యాచారాలకు పాల్పడ్డారు. ఈ దురాగతాల్లో షాజహాన్ ప్రత్యక్ష పాత్రధారి! అనేక అమానుష సంఘటనల నేపథ్యంలో ఇటీవల మహిళలు బహిరంగంగానే తమపై జరిగిన అకృత్యాలపై గొంతెత్తారు. తమపై ఎంత దారుణంగా లైంగిక హింస సాగిందో, ఎన్ని బెదిరింపులూ అదిలింపులతో తమను బాధపెట్టారో మీడియా ముందు ఏకరువు పెట్టారు. ఆగ్రహంతో కదలిన ప్రజలు ఎక్కడికక్కడ తృణమూల్ నేతల ఇళ్లపై దండెత్తారు.

ఇంత జరుగుతున్నా రాష్ట్ర పోలీసులు చోద్యం చూడ్డం తప్ప దుర్మార్గులపై కేసులు నమోదు చేయకపోవడమే తృణమూల్ మార్కు పాలన. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ నేతృత్వంలోని బృందం బాధితులను పరామర్శించటానికి వెళ్లినప్పుడు- 144 సెక్షన్ అమల్లో ఉందని, పర్యటన కుదరదని అధికార పక్షానికి కొమ్ముకాసే కహానీలను వినిపించారు. హైకోర్టు జోక్యం చేసుకొని, రోజుల తరబడి 114 సెక్షన్ విధించటానికి వీల్లేదని చెప్పింది. బృందాకరత్ పర్యటనలో బాధిత మహిళలు వినిపించిన స్వీయానుభవాలు తృణమూల్ మూకల అమానుషానికి అద్దం పట్టేవిగా ఉన్నాయి. తన కుమార్తెను టిఎంసి గూండాలు వారం క్రితం అపహరించుకుపోయారని, ఇప్పటివరకూ ఎక్కడ ఉందో జాడ తెలియలేదని అపర్ణాదాస్ అనే మహిళ విలపిస్తూ చెప్పింది. ఇలాంటి వందలాది దుర్మార్గాలూ వెల్లడైనా, పోలీసులు ఒక్క కేసూ నమోదు చేయలేదు. పైగా, సందేశ్ ఖలీలో ఇన్ని అల్లర్లు జరగటానికి సిపిఎం నేత, మాజీ ఎమ్మెల్యే నిరపడా సర్దార్ కారణమంటూ గ్యాంగ్ రేప్ నిందితుడు, తృణమూల్ నాయకుడూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన్ని అరెస్టు చేశారు. తీవ్రంగా హింసించారు. ఆ ప్రాంతపు కీచకుడిగా అవతరించిన షాజహాన్‌ని మాత్రం ముందస్తు బెయిలు ఉందన్న సాకుతో అరెస్టు కూడా చేయలేదు. ఈ తతంగాన్ని గమనిస్తున్న రాష్ట్ర హైకోర్టు కేసును సుమోటోగా తీసుకొంది. పోలీసులు ప్రేక్షక, పక్షపాత పాత్రను వదిలిపెట్టి, నిందితులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. సిపిఎం నేత సర్దార్‌ని బేషరతుగా విడుదల చేయాలని, ఆయన్ని హింసించిన పోలీసులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించింది. ప్రజల తరఫున నిర్భయంగా పోరాడుతున్న సర్దార్‌కి తాము అభినందనలు చెబుతున్నామని పేర్కొంది. షాజహాన్‌కి ఎలాంటి ముందస్తు బెయిలూ లేదని, వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించింది. బాధితులకు బాసటగా, అరాచకానికి అడ్డుచక్రంగా వ్యవహరించిన హైకోర్టు చర్య అభినందనీయం. తృణమూల్ కాంగ్రెస్ అరాచక పాలనపై బెంగాల్ ప్రజల్లో గూడుకట్టుకొని ఉన్న అసంతృప్తి, ఆగ్రహం ఇప్పుడిప్పుడే పెల్లుబుకుతోంది. అధికార కావరంతో కన్నూమిన్నూ కానకుండా ప్రవర్తించే నిరంకుశ పాలకులకు ప్రజల చైతన్యమే సరైన జవాబు.

## బ్యాటరీ స్మార్ట్‌తో క్వాంటమ్ ఎనర్జీ ఒప్పందం

Quantum eScooters Battery Smart

**హైదరాబాద్ :**

నగర కేంద్రంగా పని చేస్తోన్న క్వాంటమ్ ఎనర్జీ తాజాగా బ్యాటరీ స్మార్ట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. తన ద్వి, త్రి చక్ర విద్యుత్ వాహనాల్లో వాహనాల్లో బ్యాటరీల మార్పునకు మద్దతు కోసం జట్టు కట్టినట్లు తెలిపింది. బ్యాటరీ స్మార్ట్‌కు 25 నగరాల్లో 900 పైగా నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ఆయా సెంటర్లలో తమ వినియోగదారులకు రెండు నిమిషాల్లో బ్యాటరీ మార్చి ఇవ్వడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని క్వాంటమ్ ఎనర్జీ పేర్కొంది.

## భారత కంపెనీలతో టిఐక్యు ఒప్పందాలు

**హైదరాబాద్ :**

నగరంలో నిర్వహించిన బయో ఆసియా 2024లో భారత్‌లోని లైఫ్‌సైన్సెస్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ క్వీన్స్‌లాండ్ (టిఐక్యు) వెల్లడించింది. బయో ఆసియా సదస్సుకు గ్లోబల్ స్పాన్సర్‌గా వ్యవహరించనందుకు తమకు విశేష స్పందన లభించిందని పేర్కొంది. టిఐక్యు ఆధ్వర్యంలోని క్వీన్స్‌లాండ్ పరిశోధకులు, కంపెనీల నుంచి 8 మంది ప్రతినిధులు హాజరైనట్లు




తెలిపింది. భారత్, గ్లోబల్ సంస్థలతో ఆర్అండ్‌డి, ఇతర భాగస్వామ్యాలు కుదుర్చుకున్నామని టిఐక్యు సౌత్ ఏసియా సీనియర్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ అభినవ్ భాటియా పేర్కొన్నారు.

# కేంద్రానికి రూ.2441 కోట్ల ఎల్ఐసి డివిడెండ్




**ముంబయి :**

దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) కేంద్రానికి రూ.2441 కోట్ల భారీ డివిడెండ్‌ను ప్రకటించింది. శుక్రవారం న్యూఢిల్లీలలో రూ.2441,44,91,124 విలువ చేసే చెక్కును ఎల్ఐసి ఛైర్మన్ సిద్దార్థ మోహంతి ఇతర ఉన్నతాధికారులు కలిసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషికి అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి సీతారామన్ కార్యాలయం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గాంధీ నగర్‌లో గిఫ్ట్ సిటీలో ఏర్పాటు చేసిన ఎల్ఐసి ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్‌ను మంత్రి వర్చ్యువల్‌గా ప్రారంభించారు.

## మందగించిన కీలక రంగాలు

### -15 నెలల కనిష్టానికి పతనం

### పడిపోయిన ఎఫ్‌డిఐలు అయినా.. జిడిపి జిగేల్..?

**హైదరాబాద్ :**

భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని మోడీ ప్రభుత్వం ప్రకటించిన జిడిపి గణంకాలకు.. సర్కార్ ఇతర లెక్కలకు పొంతన లేకుండా ఉంది. ఆర్థిక వ్యవస్థలు అభివృద్ధి చెందుతున్న సమయంలో సాధారణంగా ఉపాధి అవకాశాలు పెరగాలి. తయారీ రంగం పుంజుకోవాలి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో వృద్ధి చోటు చేసుకోవాలి. కానీ.. వీటికి భిన్నమైన గణంకాలు చోటు చేసుకుంటున్నప్పటికీ.. దేశ జిడిపిని పెంచి చూపించడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో భారత జిడిపి 8.4 శాతం పెరిగిందని కేంద్ర గణంకాల శాఖ వెల్లడించింది. కాగా.. మరోవైపు కీలక మౌలిక వసతుల రంగాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పడిపోవడం గమనార్హం. ప్రతికూల పరిస్థితుల్లోనూ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) పెరగడం విమర్శలకు దారి తీస్తోంది.గడిచిన జనవరిలో ఎనిమిది ప్రధాన మౌలిక రంగాల వృద్ధి 3.6 శాతానికి పరిమితమై.. 15 నెలల కనిష్ఠాన్ని తాకింది. రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, విద్యుత్తు తదితర రంగాల్లో పనితీరు పేలవంగా చోటు చేసుకుందని స్వయంగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణంకాల్లో తేలింది. బగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు తదితర 8 కీలక రంగాల్లో 2023 జనవరిలో వృద్ధి 9.7 శాతంగా ఉంది. 2023 డిసెంబర్‌లో 4.9 శాతంగా, నవంబర్‌లో 7.8 శాతంగా నమోదయ్యింది. స్థూలంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 ఏప్రిల్-జనవరిలో కీలక రంగాల వృద్ధిరేటు 7.7 శాతానికి తగ్గింది. కాగా గడిచిన 2022-23 ఇదే వ్యవధిలో 8.3 శాతంగా చోటు చేసుకుంది. ఏడాదికేడాదితో పోల్చినప్పుడు తగ్గుదల చోటు చేసుకుంది. దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఏకంగా 40.27 శాతం వాటా కలిగిన ఎనిమిది అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు పేలవ ప్రదర్శన కనబర్చుతుంటే.. మరోవైపు జిడిపి భారీగా పెరగడం వెనుక మోడీ ప్రభుత్వ మాయాజాలం స్పష్టమవుతుందని నిపుణులు విమర్శిస్తున్నారు.

**ఎఫ్‌డిఐల్లోనూ 13% క్షీణత**

దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్న క్రమంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) తరలివస్తాయి. కానీ.. దీనికి భిన్నంగా గణంకాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్‌లో ఎఫ్‌డిఐల్లో ఏకంగా 13 శాతం పతనమై 32.03 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ట్రేడింగ్, సేవలు, టెలికం, ఆటో, ఔషధ, రసాయన రంగాల్లో ఎఫ్‌డిఐలు దిగజారినట్టు తేలింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 36.74 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. 2022-23లోనూ భారత్‌లోకి



వచ్చిన ఎఫ్‌డిఐలు 22 శాతం క్షీణించి 46 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఏప్రిల్-డిసెంబర్‌లో ఈక్విటీ మార్కెట్లు, ఇతరత్రా పెట్టుబడులు కలుపుకొని దేశంలోకి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐని పరిగణనలోకి తీసుకుంటే 51.5 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి.

## పిబిబిఎల్‌తో పేటియం ఒప్పందాలు రద్దు




**న్యూఢిల్లీ :**

పేటియం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్ (పిపిబిఎల్) నిబంధనల ఉల్లంఘనపై ఇటీవల ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ఆ సంస్థతో పేటియం పలు ఒప్పందాలను రద్దు చేసుకుంది. పిపిబిఎల్‌తో తాము చేసుకున్న అంతర్గత ఒప్పందాలను ఉపసంహరించుకుంటున్నామని పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ శుక్రవారం పేర్కొంది. ఈ విషయమై తమ మధ్య పరస్పర అంగీకారం కుదిరిందని తెలిపింది. కాగా.. ఏ ఒప్పందాలను రద్దు చేసుకున్న విషయాన్ని స్పష్టంగా వెల్లడించలేదు. పేటియం యాప్, క్యూఆర్ కోడ్, సౌండ్ బాక్స్ కార్డ్ మెషిన్లు యధాతథంగా పని చేస్తాయని పేటియం తెలిపింది.

## ఐసిఐసిఐ లంబార్డ్ రిటైల్ చీఫ్‌గా ఆనంద్ సింగ్



**ముంబయి :**

జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ఐసిఐసిఐ లంబార్డ్ తన రిటైల్, గవర్నమెంట్ బిజినెస్ చీఫ్‌గా ఆనంద్ సింగ్‌ను నియమించినట్లు ప్రకటించింది. ఆనంద్‌కు బిజినెస్ ఆపరేషన్స్, సేల్స్, మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్‌లో విశేష అనుభవం ఉన్నట్లు పేర్కొంది. హెల్త్ మేనేజ్‌మెంట్ విభాగంలో దశాబ్దం పాటు అనుభవం కలిగి ఉన్నారని తెలిపింది. 2023 మార్చి ముగింపు నాటికి ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా 305 శాఖలు, 12,865 మంది ఉద్యోగులు ఉన్నారు.

# నత్తనడకన రైల్వే ప్రాజెక్టులు

## 848 ప్రాజెక్టుల అమలులో మూడేళ్ల జాప్యంతో అదనపు భారం



**న్యూఢిల్లీ :**

దేశంలో అనేక రైల్వే ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి. 848 ప్రాజెక్టుల అమలులో సగటును మూడు సంవత్సరాలకు పైగా జాప్యం జరుగుతోంది. ఒక్కో ప్రాజెక్ట్ విలువ రూ.150 కోట్లకు పైగా ఉంటుందని 'హిందూ బిజినెస్‌లైన్' పత్రిక తెలిపింది. మొత్తం 1,820 ప్రాజెక్టుల్లో 56 ప్రాజెక్టులు షెడ్యూలు కంటే ముందే పూర్తవుతున్నాయని, 431 ప్రాజెక్టుల వ్యయం పెరిగిపోయిందని, 268 ప్రాజెక్టుల విషయంలో జాప్యం జరగడంతో పాటు ఖర్చు కూడా పెరిగిందని ఆ పత్రిక వివరించింది. 848 ప్రాజెక్టుల అమలులో సగటున 36.59 నెలల జాప్యం జరిగింది. దీంతో ప్రాజెక్టుల వ్యయం 18.5% పెరిగింది. లలిత్‌పూర్–సాత్నా–రేవా–సింగ్రూలీ రైల్వే లైన్ ప్రాజెక్టు అమలులో ఏకంగా 16 సంవత్సరాల జాప్యం జరిగింది. ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా ప్రాజెక్టు అమలులో రికార్డు స్థాయిలో 21 సంవత్సరాల 3 నెలల జాప్యం జరిగింది. మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల అమలులో కూడా జాప్యం జరుగుతోంది. 2022లో 56 ప్రాజెక్టులు ఆలస్యమైతే గత సంవత్సరం 98 ప్రాజెక్టుల అమలులో జాప్యం జరిగింది. దేశంలో మౌలిక సదుపాయాలకు సంబంధించి 24 రంగాలు ఉండగా ప్రాజెక్టుల జాప్యం విషయంలో రైల్వేలు రెండో స్థానంలో ఉన్నాయి. రోడ్డు రవాణా, రహదారుల రంగం మొదటి స్థానంలో ఉంది. 800 ప్రభుత్వ ప్రాజెక్టుల్లో జాప్యం కారణంగా 2022 డిసెంబర్ నాటికి రూ.4.5 ట్రిలియన్ల అదనపు వ్యయం జరిగిందని గత సంవత్సరం ప్రభుత్వం రాజ్యసభకు తెలియజేసింది. రూ.20.4 ట్రిలియన్లతో 1,438 ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం భావించగా వాటి వ్యయం 2022 డిసెంబర్ నాటికి రూ.24.9 ట్రిలియన్లకు చేరింది.

# ఊపిరితిత్తులను దెబ్బతీసిన కోవిడ్

**ముంబయి**

: కోవిడ్ బారినపడిన యూరోపి యన్లు, చైనీయులతో పోలిస్తే భారతీయుల్లోనే ఊపిరితిత్తులు ఎక్కువగా దెబ్బతిన్నాయని వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజి అధ్యయనంలో తేలింది. వారు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి సంవత్సర కాలానికి పైగా పట్టింది. కొందరిలో జీవితాంతం ఈ సమస్య కొనసాగవచ్చు. అధ్యయనంలో భాగంగా 207 మందిని పరీక్షించారు.



దేశంపై కోవిడ్ మహ మ్మారి తొలిసారి విరుచుకుపడినప్పుడు నిర్వ హించిన ఈ అధ్యయనం వివరాలను పిఎల్ఓ ఎస్ గ్లోబల్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో ఇటీవల ప్రచురించారు. ఊపిరితిత్తుల పనితీరుకు (ఎల్‌ఎఫ్‌టి)కు సంబంధించిన పరీక్షలో 44% మంది ఊపిరితిత్తులపై కోవిడ్ ప్రభావం పడిందని, ఇది చాలా ఆందోళన కలిగించే విషయమని వైద్యులు తెలిపారు. 35% మందిలో పరిమిత స్థాయిలో లోపాలు కన్పించాయని వెల్లూరు కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ డిజె క్రిస్టొఫర్ చెప్పారు. ఏ విధంగా చూసినా భారతీయ రోగులపై ప్రభావం దారుణంగా పడిందని తెలిపారు. నాలుగు నుంచి ఐదు శాతం మందిలో మాత్రం జీవితకాలం ఈ సమస్య ఉంటుందని నానావతి ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ సలిల్ బెంద్రే చెప్పారు. ?

# నట్టేట ముంచిన విత్తనం

## తగ్గిన పుచ్చకాయల దిగుబడి

**శ్రీకాళహస్తి :**

గత ఏడాది సిరులు కురిపించిన పుచ్చసాగు ఈ సారి చేదు ఫలితాలనే మిగిల్చింది.. సాధారణ పంటల్లో వస్తున్న నష్టాన్ని వాణిజ్య పంటల్లోనైనా పూడ్చుకుందామన్న రైతన్న కలలు అడియాశలే అయ్యాయి.. పంట వేసి సుమారు 50 రోజులు దాటుతున్నా ఇప్పటి వరకు కాయలు రాకపోవడంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు. కొన్ని చోట్ల అన్నో ఇన్నో కాయలు వచ్చినా ఆశించినంత దిగుబడి రాని పరిస్థితి. గతేడాది లాభాలే ఈ ఏడాదీ చవిచూడచ్చని గంపెడాశలతో పుచ్చసాగు లోకి దిగిన రైతన్నలను విత్తన లోపం నట్టేట ముంచింది. బోదెకు 200 నుంచి 300 కాయలుం డాల్సిన చోట పట్టుమని పది కాయలు కూడా లేకపోవడంతో రైతులు తమ కష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవు తున్నారు. శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ రెవెన్యూ డివిజన్ పరిధిలో సుమారు 400 ఎకరాల్లో వేసిన పుచ్చ తోటలు కాయలతో కళకళలాడాల్సింది పోయి మోడును తలపిస్తుండటంతో రైతులు లబోదిబో మంటున్నారు. ప్రకృతికి తోడు రైతుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల నుంచి సరైన మద్ద తు లేకపోవడంతో పుచ్చ సాగులో ఈ సారి చేదు ఫలితాలు వచ్చాయన్న విమర్శలు వస్తున్నాయి.


### కానరాని కాయలు

శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ రెవెన్యూ డివిజన్ లో అధికారిక లెక్కల ప్రకారం 200 ఎకరాల్లో, అనధికారిక లెక్కల ప్రకారం 400 ఎకరాల్లో పుచ్చ పంట సాగవుతోంది. అత్యధిక శాతం రైతులు తొట్టంబేడు మండలం బోనుపల్లిలో ఉండటం గమనార్హం. ఇక్కడ సుమారు 200 మంది రైతులు 300 ఎకరాల్లో పుచ్చసాగు చేస్తున్నట్లు సమాచారం. సాధారణంగా పుచ్చ విత్తనం 40 రోజులకు కాయలు వస్తుంటాయి. 65 నుంచి 70 రోజుల్లో కోత కోయాల్సి ఉంటుంది. ఒక్కో పుచ్చచెట్టు కనీసం పదికాయలైనా పడతుందని రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన ఒక్కో బోదెకు 200 నుంచి 250 కాయలు వరకు వస్తాయని రైతులు చెబుతున్న మాట. అయితే ఈ ఏడాది 50 రోజులు కావస్తున్నా కొన్ని చోట్ల కాయలు కూడా రాలేదని రైతులు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల అరకొరగా వచ్చినా బోదెకు 20 నుంచి 50 కాయలే దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తామంతా పంటల యాజమాన్యంపై సరైన జాగ్రత్తలు తీసుకున్నామనీ, సరైన సమయం లో ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేశామనీ, అయినా ఇలాంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదని రైతులు వాపోతున్నా రు. వాతావరణ ప్రభావమా? లేక విత్తన లోపమా? అర్థం కాక రైతులు తలలు పట్టుకుంటున్నారు.

సాధారణంగా పుచ్చ సాగులో ఎకరాకు 20 నుంచి 25 టన్నుల దిగుబడి వస్తుంది. కాయ సైజును బట్టి ధర నిర్ణయించబడుతుంది. కాయ తాజాగా ఉండి సైజు పెద్దదిగా ఉంటే కిలో రూ.18 నుంచి రూ.22 వరకు ధర పలుకుతుంది. టన్నుకు రూ.18 నుంచి రూ.20 వేలు వరకు గిట్టుబాటు వస్తుంది. ఎకరాకు రైతుకు రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఏడాది ఆ పరిస్థితి లేకపోవడంతో కనీసం పెట్టుబడి అయినా వస్తుందా..! అన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. ఎకరా పొలంలో పుచ్చసాగు చేసేందుకు రైతుకు రూ.లక్ష పైనే పెట్టుబడి ఖర్చు అవుతోంది. ఈ ఏడాది 50 రోజులు అయినా కాయలు రాకపోవడం, వచ్చిన చోట ఎకరాకు 5 నుంచి 10 టన్నులు మాత్రమే దిగుబడి రావడంతో పెట్టుబడి కూడా రాదనీ, ఇక అప్పులే మిగులుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ప్రాధేయపడుతున్నారు. పుచ్చవిత్తనాలు అమ్మే డీలర్లపై వ్యవసాయా ధికారులు సరైన దృష్టి పెట్టి ఉంటే, కొత్తగా పుచ్చసాగులోకి దిగిన రైతులకు సకాలంలో పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించి ఉంటే ఈ పరిస్థితులు దాపురించేవి కావన్నది నిజం.

**పెట్టుబడి కూడా వచ్చేలా లేదు : వెంకటముని నాయుడు, రైతు, బోనుపల్లి**

ఈ సారి పుచ్చ సాగును చూస్తే కళ్ల వెంబడి నీళ్లొస్తున్నాయి. నాలుగుకెరాల్లో పుచ్చ సాగు చేస్తే కేవలం రెండు ఎకరాల్లో మాత్రమే అంతోఇంతో దిగుబడి వచ్చింది. మిగిలిన రెండు ఎకరాల్లో కాయలు కూడా పట్టలేదు. మా ఊర్లో అందరి రైతుల పరిస్థితీ ఇంతే. నాలుగు ఎకరాలకు రూ.నాలుగు లక్షలు పెట్టుబడి పెట్టాను. కనీసం పెట్టుబడి డబ్బులు వచ్చినా సంతోషపడతా. పుచ్చసాగు ఎందుకింత చతికిలపడిందో అధికారులు కనిపెట్టి రైతులను ఆదుకోవాలి.



### నష్టాల్లో పుచ్చరైతులు


**దిగుబడి తగ్గినమాట వాస్తవమే : పుష్పలత, ఉద్యానవనపంటల అధికారి, శ్రీకాళహస్తి**

ఈ సారి వేసిన పుచ్చసాగులో దిగుబడి తగ్గిందన్న మాట వాస్తవమే. రైతులు పంటల యాజమాన్యంపై సరైన జాగ్రత్తలే తీసుకున్నారు. సకాలంలో ఎరువులు వేశారు. పురుగుమందులు పిచికారీ చేశారు. వాతావరణ ప్రభావం, విత్తన లోపం వల్ల దిగుబడి తగ్గి ఉండొచ్చని భావిస్తు న్నాం. 50 రోజులు దాటినా కాయలు రాకపో వడంపై దృష్టి సారిస్తున్నాం. పుచ్చ నష్టాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాం.

# సుప్రీం తీర్పు ప్రకారమే 'అటవీ' నిర్వచనం : సిజెఐ ధర్మాసనం

**న్యూఢిల్లీ అక్షిత ప్రత్యేక ప్రతినిధి :**

భూమిని గుర్తించే ప్రక్రియలో 1996లో టిఎన్ గోదావర్మన్ తిరుమల్‌పాడ్ తీర్పులో పేర్కొన్న 'అటవీ' నిర్వచనం ప్రకారం.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తప్పనిసరిగా వ్యవహరించాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అటవీ సంరక్షణ చట్టానికి 2023లో చేసిన సవరణలను సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.పిటిషనరు తరపున సీనియర్ న్యాయవాదులు ప్రశాంత భూషన్, చంద్రసేన్ వాదనలు వినిపిస్తూ 2023 సవరణలోని సెక్షన్ 1ఎ గోదావర్మన్ తీర్పులో ఇచ్చిన 'అడవి' నిర్వచనం కుదించబడిందని, దీని ప్రకారం భూమిని అటవీగా నోటిఫై చేయాలని, ప్రభుత్వంలో ప్రత్యేకంగా అటవీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ నిర్వచనాన్ని కుదించడం వల్ల దాదాపు 1.99 లక్షల చదరపు కిలోమీటర్ల అటవీ భూమి 'అటవీ' పరిధి నుండి బయటపడుతుందని అన్నారు. అడవులను అటవీయేతర వినియోగానికి మళ్లించబడుతున్న భూముల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సిజెఐ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.'రూల్ 16 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పరిపాలన కసరత్తు పూర్తి చేయడానికి పెండింగ్‌లో ఉంది. గోదావర్మన్‌లోని ఈ కోర్టు తీర్పులో స్పష్టంగా వివరించబడిన సూత్రాలను తప్పనిసరిగా పాటించాలి. 16వ నిబంధనలో నిపుణుల కమిటీ గుర్తించాల్సిన అటవీ, వంటి ప్రాంతాలు, వర్గీకరించని అటవీ భూములు, కమ్యూనిటీ ఫారెస్ట్ భూములు ఉంటాయి. అందువల్ల గోదావర్మన్ తీర్పులో వివరించిన విధంగా 'అటవీ' అనే వ్యక్తీకరణ పరిధికి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి' అని పేర్కొంది. ఈ ఆర్డర్‌కు సంబంధించి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సర్క్యులర్‌ను జారీ చేయాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఉత్తర్వు తేదీ నుండి రెండు వారాల వ్యవధిలో రాష్ట్రాలు ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీలతో అడవులుగా గుర్తించబడిన భూమికి సంబంధించిన సమగ్ర రికార్డును అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం తమకు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. నిపుణుల కమిటీల నివేదికలను మార్చి 31లోగా ఫార్వార్డ్ చేయడంతో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తప్పనిసరిగా ఆదేశాలను పాటించాలని, ఈ రికార్డులు ఏప్రిల్ 15 నాటికి అధికారిక వెబ్‌సైట్‌లో డిజిటలైజ్ చేయాలని, అందుబాటులో ఉంచాలని సూచించింది.2023 రూల్స్‌లోని రూల్ 16 ప్రకారం ఏర్పాటైన నిపుణుల కమిటీలు గోదావర్మన్ తీర్పు ప్రకారం ఏర్పాటైన మునుపటి నిపుణుల కమిటీలు చేసిన పనిని దృష్టిలో ఉంచుకోవాలి. అయితే, 2023 నిబంధనల ప్రకారం ఏర్పడిన నిపుణుల కమిటీలకు రక్షణకు అర్హమైన అటవీ భూముల పరిధిని విస్తరించేందుకు స్వేచ్ఛ ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు అనుమతి లేకుండా అటవీ భూములను జంతుప్రదర్శనశాలలు, సఫారీలకు తెలియజేయకూడదని పేర్కొంది. తదుపరి విచారణ జులైకు వాయిదా వేసింది.



# పిల్లల ప్రియనేస్తం లెనిన్..

గొప్పవాళ్ళ జీవిత చరిత్రలు చూస్తే.. వాళ్లకందరికీ ఒక సారూప్యత ప్రధానంగా కనిపిస్తూంటుంది. అది పిల్లల పట్ల ప్రేమ. కారల్ మార్క్స్ తన పిల్లలతోనూ, మనుమలతోనూ కలిసి ఆనందంగా గడపడానికి ఇష్టపడేవాడు. పసిపిల్లలను తన భుజాల మీద కూర్చోబెట్టుకొని ఉత్సాహంతో యుద్ధ గుర్రంలా నటించేవాడు. పిల్లల సాహచర్యంలో అత్యంత స్వస్థ మనస్కుడయ్యేవాడని ఆయన గురించి రాసిన రచనల్లో కనిపిస్తుంది. లెనిన్ పిల్లలతో ఎలా ఉన్నారో రష్యన్ మహారచయిత తొల్‌స్తోరు లేవ్ (1828-1910), క్రెమ్లిన్ గార్డు ఎస్.ఎన్. అలీకిన్ వంటి వారు వివరించారు. పిల్లలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే వ్యక్తిత్వం ఆయనది. పిల్లలు ఆయన రాక కోసం ఎదురుచూసే వారంట. ఒక్క మాటలో చెప్పాలంటే పిల్లల ప్రియనేస్తం లెనిన్..

లెనిన్ పిల్లల సాహచర్యాన్ని ప్రేమించేవారు. మాస్కో సమీపంలోని ఒక గ్రామంలో పిల్లలతో కలిసి ఆయన తీయించుకున్న ఒక ఫొటో ప్రాచుర్యంలో ఉంది. అందులో ఆయన నిర్మలంగా, చిరునవ్వుతో కనిపిస్తారు. ముఖం మీది ఆందోళన ముడతలు మాయమైపోయి, ఎంతో ఆనందంగా ఉన్నట్లు ఆ ఫొటోల్లో కనిపిస్తారు. పిల్లలతో పుట్టగొడుగులు సేకరించడానికి వెళ్లడం ఆయనకు ఎంతో ఇష్టం. పిల్లలకు పాఠాలు చెప్పడం, బొమ్మలు వేయించడం చేస్తుండేవారు. అప్పుడప్పుడు పిల్లల్ని తీసుకుని బయటకు వెళ్లి ఆ విషయాలు వివరించేవారు. దాంతో పాటు అక్కడే పిల్లలందరినీ చుట్టూ కూర్చోబెట్టుకుని కథలు చదివి, వినిపించేవారు. పిల్లలు ఆయనను తమ ప్రియమైన స్నేహితునిగా భావించేవారు. ఆయన రాక కోసం ప్రతిరోజూ ఎదురుచూసే వారు. లెనిన్‌కు పిల్లలు అంటే అమితమైన ప్రేమ. పిల్లలతో క్రిస్మస్ వంటి సందర్భాల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యం చేసేవారు. అంతేకాదు విప్లవ సమయంలో పిల్లలకే ఆహారం అందాలని, వారికే మొదటి ప్రాధాన్యత ఇచ్చేవారు. ఎక్కువ శ్రద్ధ కనబరిచేవారు. విప్లవం విజయవంతం తర్వాత పిల్లల ఆహారం, ఆరోగ్యం, విద్య, ఆట, పాటలకు ప్రాముఖ్యతను కల్పించారు లెనిన్.

### రాక కోసం పిల్లల ఉబలాటం..


తొల్‌స్తోరు లేవ్ లెనిన్ గురించి చెబుతూ.. 'నేను పారిస్ దగ్గర ఉండేటప్పుడు, పిల్లలతో ఆడుకోవడానికి ఆయన తరచూ మా ఇంటికి వచ్చేవాడు. పిల్లలతో వ్యవహరించడంలో ఆయనకు గల నిసర్గ సామర్థ్యం నాకు ఎప్పుడూ ఆశ్చర్యం కలిగించేది. వాళ్లు కేవలం ఆయన్ను ఆరాధించేవాళ్లు. ఆయన ప్రతి రాక కొరకూ ఉబలాటంతో ఎదురుచూసేవాళ్లు. ఆయనకు వాళ్లతో ఎలా మాట్లాడవలసిందీ తెలుసు. పిల్లల కోసం వినోదకరమైన ఆటలు సృష్టించడం ఆయనకు తెలుసు. '1911లో లెనిన్, నేనూ పారిస్ నుండి కొన్ని మైళ్లు సైకిల్స్‌పై వెళ్లాము. నా పదకొండేళ్ల కూతురు తనను మా వెంట తీసుకువెళ్లమని కోరింది. లెనిన్ సహజంగానే ఆమెను తీసుకుపోవాలని పట్టుబట్టారు. అది ఎగుమారు రోడ్డు. చాలా నిటారుగా ఉంది. ప్రతి నిటారు వాలు దగ్గర ఆయన ఆమె పక్కన సైకిల్ తొక్కుతూనే ఆమె సైకిల్‌ను వెనుక నుండి తోస్తూ, ఆమెను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. ఆమె కాస్త అలసిపోయినా, తన సైకిల్ తాను తొక్కితే ఏమీ హాని జరగదనీ, ఎంతైనా ఆమె ఆరోగ్యం గల దిట్టమైన పిల్ల అనీ' నేను అన్నాను. అప్పుడు ఆయన నా కూతురు పట్ల నా కిరాతక వైఖరిని దూషించి, 'మీలాంటి తల్లిదండ్రుల నుంచి పిల్లలను దూరంగా ఉంచాలి' అన్నారని చెప్తూ.. పిల్లల పట్ల లెనిన్ సునిశిత ప్రేమను అర్థం చేసుకోవచ్చంటారు.

### శిశు సంక్షేమ కమిషన్ ఏర్పాటు..

కామ్రేడ్ లెనిన్ భూమండలంలో ఆరింట ఒక భాగం ఆక్రమించిన రాజ్యానికి అధిపతి అయినప్పుడు.. ఆయన సోవియట్ రాజ్యంలోని పిల్లల సంక్షేమం పట్ల నిత్య ఆదుర్దా కనబరిచేవారు. అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవం జరిగిన వెంటనే విద్యా ప్రజా కమిషనరేట్ కింద సంరక్షణ కౌన్సిల్ నెలకొల్పబడింది. ఈ కౌన్సిల్ బోర్డులో పిల్లలతో సంబంధం గల అన్ని కమిషనరేట్ ప్రతినిధులూ ఉన్నారు. ఆరోగ్య ప్రజా కమిషనరేట్, ఆహార ప్రజా కమిషనరేట్, సాంఘిక పోషణ ప్రజా కమిషనరేట్, అంతరంగిక వ్యవహారాల ప్రజా కమిషనరేట్ మొదలైనవి. తర్వాత, ఆ కౌన్సిల్‌కు ఇతర ప్రజా కమిషనరేట్ల వద్ద తగినంత పలుకుబడి లేదనీ, దాని నిర్ణయాలు తరుచూ అమలు జరగడం లేదనీ లెనిన్ గమనించినప్పుడు, అఖిల రష్యా కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షవర్గం అనే ఒక అత్యున్నత సంస్థ కింద ఒక శిశు సంక్షేమ కమిషన్‌ను నిర్మించాలని ఆయన సూచించారు. పిల్లల నిజ మిత్రుడు ఎఫ్.ఇ. జెర్జిన్‌స్కిరుని దానికి అధిపతిగా నియమించారు లెనిన్.

### పిల్లల పట్ల ప్రత్యేక ఆదుర్దా..

కరువు, ఆర్థిక అవ్యవస్థా ఉన్న కఠోర సంవత్సరాలలో లెనిన్ పిల్లల పట్ల ప్రత్యేక ఆదుర్దా కనబరిచేవారు. కామ్రేడ్ లెనిన్ సంతకం చేసిన అసాధారణమైన ఉత్తర్వులు, ఆ కాలంలో సోవియట్ ప్రభుత్వం జారీ చేసినవి. పిల్లల పట్ల సోవియట్ ప్రభుత్వానికీ, లెనిన్‌కూ గల శ్రద్ధకు ఎల్లప్పుడూ అవి సాక్ష్యంగా ఉంటాయి. శిశు సంక్షేమ కమిషన్ నిర్మాణ సందర్భంలో, సిపిఎస్‌యు (బి) కేంద్రకమిటీ, అఖిల రష్యా కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షవర్గం, ఆయా స్థానిక సంస్థలకు ఈ కింది మాటలతో ఒక జాబు రాశాయి. 'దేశం తీవ్ర ఆర్థిక ఆహార ఇబ్బందులలో ఉన్నప్పటికీ, సోవియట్ కార్మికవర్గ రాజ్యపు పిల్లలందరికీ పూర్తిగా తిండి లభించాలి, లభిస్తుంది.'1919లో చేయబడిన ఒక ఉత్తర్వు.. కామ్రేడ్ లెనిన్ సంతకం చేసినది.. ఇలా ప్రకటించింది. 'పద్నాలుగేళ్ల వయస్సు వరకు ఉన్న పిల్లలకు స్థానిక ఆహారసంస్థలు ఇచ్చే ఆహార సరఫరాలన్నీ ఇప్పటి నుండీ ప్రభుత్వ ఖర్చు మీద ఉచితంగా ఇవ్వాలి. పిల్లల ఆహార ఉత్పత్తులకు అగ్ర తాంబూలం ఇవ్వాలి. పైన చెప్పిన వయస్సు లోపల ఉన్న పిల్లలందరికీ ఉచిత



ఆహార సరఫరాలు పొందే హక్కు ఉంది.' కామ్రేడ్ లెనిన్ ఉత్తర్వు మేరకు అత్యుత్తమ గ్రామీణ సౌధాలూ, ప్రభుత్వ క్షేత్ర భవనాలూ పిల్లల సంస్థల కొరకు స్వాధీనం చేసుకోబడ్డాయి. ఆయన సంతకం చేసిన ఒక ఉత్తర్వులో ఇలా ఉంది.. 'పిల్లల శిబిరాల కొరకు పంపే సరుకుల రవాణాను మిలిటరీ సామగ్రి ఎంత ముఖ్యమో అంత ముఖ్యంగా ఎంచాలి!' అనేది దానిలోని సారాంశం.లెనిన్ ఆదుర్దా ప్రకటించింది పిల్లల ఆరోగ్యంపట్లనే కాదు. పెరుగుతున్న తరం యొక్క విద్య పట్లా, పెంపకం పట్లా ఆయన ఆదుర్దా కనబరిచారు. విద్యా బోధనా, సార్వత్రిక విద్య ప్రవేశ పెట్టడం.. వగైరాల గురించి ఆయన ఇచ్చిన ఆదేశాలు తెలియజేస్తాయి.

### హృదయాంతరాల్లో నిండుగా..

అంతర్యుద్ధమూ, విదేశాల జోక్యమూ జరిగిన కఠోర సంవత్సరాలలోనూ.. పునరావాసపు కష్టకాలంలోనూ.. కార్మికుల్లో, కర్షకుల్లో లెనిన్‌కు కానుకలుగా ఏవైనా వస్తువులు పంపేవాళ్లు. కానీ ఆయన తప్పనిసరిగా వాటిని కిండర్‌గార్డెన్‌కో, క్రెచ్‌కో పంపేవారు.ఆ కాలంలో అస్త్రహన్‌లో పనిచేస్తూ ఉన్న సెర్గేరు మిరోనొవిచ్ కీరొవ్ ఒకసారి ప్రత్యేక వార్తాహరుని ద్వారా లెనిన్‌కు ఒక రహస్య ఉత్తరం పంపాడు. బాకూ కార్మికులు నైట్‌గార్డ్ శ్రేణులను తప్పించుకొని వచ్చి, అస్త్రహన్‌కు పెట్రోల్ అందించారని ఆ ఉత్తరంలో అతను తెలియజేశాడు. మాస్కోలోని తీవ్ర ఆహార పరిస్థితి తెలిసిన సెర్గేరు మిరోనొవిచ్ కొంత వెన్నా, చేపగుడ్లూ లెనిన్‌కు పంపారు. వార్తాహరుడు ఉత్తరమూ, పొట్లమూ లెనిన్‌కు అందించారు. ఉత్తరం చదివిన తర్వాత లెనిన్ తన కార్యదర్శి ఎల్.ఎ. ఫోతియెవాను పిలిచి, వెన్నా, చేపగుడ్లూ ఏదో ఒక కిండర్ గార్డెన్‌కు గానీ, క్రెచ్‌కి గానీ పంపమని ఆమెతో చెప్పారు.

# సామరస్యం.. సేవాతత్త్వం..

నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి), నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్‌ఎస్‌ఎస్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాలభటులు) వంటి సంస్థలు విద్యార్థుల్లో క్రమశిక్షణని, దేశభక్తిని పెంపొందిస్తాయి. వీటిల్లో చేరిన విద్యార్థులు సమాజం కోసం సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. బాలబాలికల్లో





నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికి తీసి.. వారిని ధైర్యవంతులుగానూ, సాహసాలు చేసే పౌరులుగానూ, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే ధీరులుగానూ తీర్చిదిద్దేందుకు 'బాలభట బృందం' ఎంతగానో దోహదపడుతోంది. చిన్నప్పటి నుంచే పిల్లల్లో పరమత సహనం, సోదర భావం, దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించటానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, భూకంపాలు, వరదలు, తుపాన్లు, కరువు పరిస్థితులు వంటివి వచ్చినప్పుడు సహాయపడటంలో వీరు ఎంతగానో కృషి చేస్తారు. పుష్కరాలు, పండుగలు, జాతర్లు వంటి సమయాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ వంటి వాటిల్లోనూ వీరు ఎంతో క్రియాశీలక పాత్రలను పోషిస్తున్నారు.

బాలబాలికల్లో దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందించి- వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి రాబర్ట్ స్టీఫెన్ సన్ స్మిత్ బేడెన్ పవెల్ 1907లో ఇంగ్లాండ్‌లోని బ్రౌన్‌సి ద్వీపంలో 20 మంది విద్యార్థులతో ఈ స్కౌట్ (బాలభట బృందం) ప్రారంభించారు. ఈయన 1857 ఫిబ్రవరి 22న లండన్ నగరంలో జన్మించారు. 'థింకింగ్ డే' పేరుతో స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ప్రపంచ వ్యాప్తంగా 142 దేశాల్లో జరుపుకుంటున్నారు. ఈ టీమ్‌లో బాలురను 'స్కౌట్స్', బాలికలను 'గైడ్స్' అని పిలుస్తారు. దేశంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఈ శిక్షణ ఇస్తారు. దీనిలో చేరిన పిల్లలకు సేవా నిరతి గురించి, శిక్షణ ఇస్తారు. వీరికి ఈత కొట్టడం, వంతెనలు కట్టడం, రోడ్ల నిర్మాణం, ప్రథమ చికిత్సా పద్ధతులు, ముడులు (నాట్స్) వేయటం, మ్యాపింగ్, కంపాస్, ఎస్టిమేషన్, మార్చింగ్ వంటివి నేర్పుతారు. ఈ టీమ్‌లో చేరినవారు దళాలుగా ఏర్పడతారు. ప్రతి దళ చిహ్నంగా ఒక పతాకం, వాయిద్యాలు ఉంటాయి. 'సదా సమాజసేవకు సిద్ధమై ఉంటాం' అనే నినాదం ఈ పతాకంపై రాసి ఉంటుంది. ప్రతి జట్టూ ఒక నాయకుడి ఆధీనంలో ఉంటుంది. ఈ టీమ్‌లో విద్యార్థులందరూ స్వచ్ఛందంగా చేరాలి. సత్యం పలకడం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, రోగగ్రస్తులకు సేవ చేయడం, పోలీసు వ్యవస్థకు అత్యవసర సమయాల్లో సాయపడటం ద్వారా బాలభటులు సమాజసేవలో పాల్గొంటున్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన కార్యాలయం మధ్యప్రదేశ్‌లోని పచ్మర్హిలో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఇబ్రహీంపట్నం (ఆంజనేయ టవర్స్), గుంటూరు జిల్లా తాడికొండలలోనూ శిక్షణా కేంద్రాలున్నాయి. జాతీయ భావం పెంపొందేలా..భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థినీ విద్యార్థుల్లో జాతీయతా భావాన్ని పెంపొందించటం జరుగుతోంది. ప్రాథమిక స్థాయి పిల్లల్లో 3-5 ఏళ్ల వరకూ బాలబాలికలను బన్నీ, 5 %--% 10 ఏళ్ల బాలురను కబ్, బాలికలను బుల్‌బుల్, 10 %--% 15 (17) ఏళ్లు దాటిన బాలురను (స్కౌట్స్), బాలికలను (గైడ్స్), 16 %--% 25 సంవత్సరాల వారు రోవర్స్ (బాలురు), బాలికల్ని రేంజర్స్‌గా పిలుస్తారు. పదేళ్లు దాటిన తర్వాత ఆరో తరగతిలో చేరిన తర్వాత 'ప్రవేశ్' లో చేరతారు. మూడునెలల శిక్షణ ఉంటుంది. ఆ తర్వాత 'ప్రథమ సోపాన్' ఆరు నెలలు, 'ద్వితీయ సోపాన్' ఆరు నెలలు, 'తృతీయ సోపాన్' లకు మరో ఆరునెలలు శిక్షణ ఉంటుంది. ఇందులో ఉత్తీర్ణత సాధించినవారు తొమ్మిది నెలల తర్వాత 'రాజ్య పురస్కార్' శిక్షణకు అర్హులవుతారు. రాష్ట్ర స్థాయిలో జరిగే టెస్టులో ఉత్తీర్ణత సాధించినవారికి గవర్నరు సంతకంతో కూడిన సర్టిఫికెట్‌ను అందజేస్తారు. రాజ్య పురస్కార్ తర్వాత 12 నెలలకు రాష్ట్రపతి టెస్టింగ్ క్యాంపు ఉంటుంది. ఇందులోనూ ఉత్తీర్ణత సాధించిన వారికి రాష్ట్రపతి సంతకంతో కూడిన సర్టిఫికెట్‌ను అందజేస్తారు. ఎన్‌సిసిలో 'సి' సర్టిఫికెట్‌కు ఉన్నంత ప్రాధాన్యత ఈ సర్టిఫికెట్‌కు కూడా ఉంటుంది. ఈ సర్టిఫికెట్ కోర్సులో ఉత్తీర్ణత పొందినవారికి చదువు, ఉద్యోగాల్లో 0.5 రిజర్వేషను కూడా ఉంటుంది.

### సాహసానికి సై.. ప్రతిభలో భళా..

ఆయా జిల్లాలకు చెందిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలభట విద్యార్థులు తమ నైపుణ్యాలు, ప్రతిభ ప్రదర్శించి భళా అనిపిస్తుంటారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణ, సేవాభావం అలవర్చుకొని, ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటారు. ఈ క్యాంపుల ద్వారా తమలో ఉన్న భయాన్ని పోగొట్టుకొని, ఆత్మస్థయిర్యాన్ని నింపుకుంటుంటారు. ఆపద, విపత్కర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఇతరులను కాపాడగలిగే నైపుణ్యాలను సైతం నేర్చుకుంటారు. తమను తాము కాపాడుకోవడానికి గల అవకాశాలను అలవరుచుకుంటారు. ఎంతో క్రమశిక్షణతో ఉదయం నుంచీ రాత్రి వరకూ వీరికి వివిధ అంశాల్లో జరిగిన శిక్షణల్లో.. ఉదయం లేచిన తర్వాత కాలకృత్యాలు, బిపి 6 ఎక్సర్‌సైజులు, టిఫిన్, మెడిటేషన్, యోగా, ఆ తర్వాత మానసిక వికాసానికి, దేశభక్తి, ఇతర అంశాలపై తరగతులు కొనసాగుతాయి.

### చదువుకుంటూనే జీవన నైపుణ్యాలు

ఓవైపు చదువుకుంటూనే మరోవైపు దేశపౌరులుగా,



స్నేహభావం, సేవాభావం, క్రమశిక్షణ, ధైర్యసాహస కృత్యాల్లో రాటుదేలుతారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోగల ఆత్మస్థైర్యాన్ని నింపుకుంటారు. అగ్నిప్రమాదం వంటి ఆపదలో ఉన్నవారిని ఎలా కాపాడాలో నైపుణ్యం సంపాదిస్తారు. బాలభట బృందంలోని 'ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన్' టెస్టుల్లో ఉత్తీర్ణులైన వారికి రాష్ట్రస్థాయిలో సర్టిఫికెట్లు అందజేస్తారు. తాము చదువుతున్న పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడమే కాదు, వాటి సంరక్షణ బాధ్యతను కూడా వీరు తీసుకుంటారు.


### విపత్కర సమయంలో

దేశంలో ఏ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా అక్కడి స్కౌట్స్ అండ్ గైడ్స్ బాధిత ప్రజానీకానికి వివిధ ప్రభుత్వ శాఖలు, పోలీసు శాఖ ద్వారా అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. రాష్ట్రంలో హుద్‌హుద్ తుపాను సంభవించినప్పుడు ఉత్తరాంధ్రలో వందలాది మంది బాలభటులు సేవలందించారు. మిఛాంగ్ తుపాను సమయంలోనూ కృష్ణా, గోదావరి నదులతోపాటు సముద్ర తీర ప్రాంతాల్లోని ప్రజానీకాన్ని ఒడ్డుకు తీసుకురావటానికి తమవంతుగా సహకారాన్ని అందించారు. ఆయా ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినప్పుడు మందులు అందించటం, స్థానికులను క్యాంపుల వద్దకు తీసుకెళ్లటం, ఇంజక్షన్లు చేయించటం, భోజనం ప్యాకెట్లు అందించడం చేశారు. పల్స్ పోలియో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించినప్పుడు వీరు కూడా వాటిల్లో పాల్గొంటారు. తెలంగాణాలో సమ్మక్క-సారక్క జాతర్లు, యాదాద్రిలో ఉత్సవాలు, ఆంధ్రాలో తిరుపతి, శ్రీశైలం, అన్నవరం, పైడితల్లి అమ్మవారి ఆలయాల వద్ద ఉత్సవాలు జరిగినప్పుడు పోలీసుశాఖకు సహకరిస్తారు. వీరు యాత్రికులను క్యూలైన్లలో ఉండేలా చూడటం, మంచినీరు అందించటం, వసతి, ఆరోగ్య కేంద్రాల వివరాలు తెలియజేస్తారు. కరోనా సమయంలో వలస కూలీలకు ఆయా కేంద్రాల వద్ద భోజనాలు అందించటం, ఆరోగ్య కేంద్రాల వద్ద సహకారాన్ని అందించారు. ప్రతిఏటా ఆగస్టు 15, జనవరి 26న జాతీయస్థాయిలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్రస్థాయిలో గవర్నర్, ముఖ్యమంత్రి వీరి నుంచి గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. బాలబాలికలకు జీవన నైపుణ్యాలు (లైఫ్ స్కిల్స్) ను నేర్పిస్తారు. సమస్యలను ఎదుర్కొనేలా శిక్షణ ఇస్తారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో కొనసాగుతున్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





## దర్శకధీరుడి క్లారిటీ..

మహేశ్‌బాబు, రాజమౌళి కాంబినేషన్ అనుకున్నప్పటినుంచీ.. ఈ సినిమాపై ఏ చిన్న విషయం బయటకొచ్చినా క్షణాల్లో వైరల్‌గా మారుతున్నది. కొందరైతే.. ఉన్నవీ లేనివీ కూడా కల్పించుకొని మరీ ఈ సినిమాపై వార్తలు రాసేస్తున్నారు. ఈ సినిమాకు 'మహారాజ్' అనే టైటిల్ ఖరారు చేశారనే వార్త రీసెంట్‌గా సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయింది. ఇలాంటి వార్తలన్నింటికీ చెక్ పెట్టేశారు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి. తాజాగా ఆయన బళ్లారిలోని అమృతేశ్వర ఆలయ ప్రారంభోత్సవానికి కుటుంబసమేతంగా హాజరయ్యారు.



హల్దీ వేడుకలో ప్రగ్యా జైస్వాల్ అందాల ఆరబోత

## సామాన్యులతో సూపర్‌స్టార్ ప్రయాణం



మిగతా హీరోలతో పోల్చి చూస్తే రజనీకాంత్ జీవనశైలి భిన్నం. వయసు మీద పడుతున్నా కుర్రాళ్లలా కనిపించడానికి చాలామంది హీరోలు ప్రయత్నిస్తుంటారు. రజనీ అలాకాదు. ఇంట్లో ఎలా ఉంటారో, బయటా అలాగే ఉంటారు. తలకు రంగేయడం, వయసు దాచేయడం ఆయన హిస్టరీలో లేదు. రజనీ పారితోషికం వందకోట్ల పైమాటే. కానీ లగ్జరీలకు పోరు. సామాన్యుడిగా బతకడం.. అందరినీ ఆప్యాయంగా పలకరించడం రజనీట్కస్టైల్. రీసెంట్‌గా చెన్నయ్ నుంచి కడపకు సాధారణ ప్రయాణికుడిగా ఎకానమీ క్లాస్‌లో ప్రయాణించారు రజనీ. ఆ విమానంలో రజనీని చూసిన జనం సంతోషంతో పొంగిపోయారు.



## నేషనల్ క్రష్ కాదు.. ఇంటర్నేషనల్ క్రష్..

రష్మిక ఇమేజ్ దేశం దాటి ఇప్పుడు విదేశాలకు కూడా పాకినట్టుంది. 'పుష్ప', 'యానిమల్' చిత్రాలతో ప్రపంచవ్యాప్త గుర్తింపు సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ.. క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్ ఫంక్షన్‌లో మన దేశం తరఫున పాల్గొనేందుకు జపాన్‌లోని టోక్యోకి వెళ్లింది. అంతే.. టోక్యో ఎయిర్‌పోర్ట్‌లో రష్మికకు అక్కడి అభిమానులు బ్రహ్మరథం పట్టారు. రష్మిక ఫొటోలతో డిజైన్ చేసిన ప్లకార్డులను చూపిస్తూ.. రష్మికకు గ్రాండ్ వెల్కం చెప్పారు. ఈ పరిణామాన్ని చూసి రష్మిక ఆశ్చర్యానికి లోనైంది. ఇక్కడ కూడా ఇంతమంది అభిమానులున్నారంటే నమ్మలేకపోతున్నానంటూ ఆనందం వెలివెబుచ్చింది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డుల కార్యక్రమంలో మన దేశం తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం రష్మికను వరించింది. ఈ గౌరవం దక్కించుకున్న తొలి నటిగా రష్మిక నిలవడం నిజంగా గర్వకారణం.

# బంజారా ప్రజల అభ్యున్నతిలో సంత్ సేవాలాల్ పాత్ర మరువలేనిది

## బంజారా ప్రజలు అత్యంత విశ్వాస పాత్రులు

**అక్షిత న్యూస్ రాయపర్తి (పాలకుర్తి)పాలకుర్తి**







గిరిజన సామాజిక వర్గం అభివృద్ధిలో సంత్ సేవాలాల్ మహారాజ్ పాత్ర చాలా కీలకమని నిజాం సామ్రాజ్యాన్ని తన ఆధ్యాత్మిక శక్తితో గడగడలాడించి పేరి ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతి వీరుడు సేవాలాల్ మహారాజ్ అని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం నాడు పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల ముగింపు సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా ప్రజలు అత్యంత విశ్వాస పాత్రులు అని బంజారా ప్రజల్లో అత్యధిక మంది నమ్మకంతో గుడాచార వ్యవస్థలో పనిచేసి నిజాం సామ్రాజ్యంలో గోల్కొండ కోటలో ప్రవేశించడానికి ఉన్న ప్రత్యేక దర్వాజ బంజారా దర్వాజా ద్వారా కోటలోనికి ప్రవేశించడానికి ఎలాంటి తనిఖీలు లేకుండా ప్రవేశించే అంత నమ్మకంగా ఉండేవారని ఆమె ఈ సందర్భంగా అన్నారు. గిరిజన ప్రజలు విద్య వైద్య ఆధ్యాత్మిక వైజ్ఞానిక రంగాలలో ముందుకు సాగాలని సూచించారు. ఎన్ని అడ్డంకులు ఏదైనా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటామని గత ప్రభుత్వాలు గిరిజనులకు అన్యాయం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి చెందేలా చూస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ వివిధ మండలాల ఎస్టీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తాం
- కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి అన్నారు.రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలు అమలులో బాగంగా మరో రెండు పథకాలు గృహ జ్యోతి, 200 యూనిట్స్ ఉచిత కరెంట్ మరియు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేసినందుకు, నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు ఆకవరపు మధుబాబు, మహమ్మద్ నాజర్, రాయిని రమేష్,సాల్వేర్ లింగం, అయ్యాడపు నర్సిరెడ్డి, ఆముదా లక్ష్మణ్,గర్దాసు సురేష్, జిల్లా వెంకటేశం, కోట సుధాకర్, బషీర్, దౌల కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, సాల్వేర్ ప్రవీణ్ కుమార్, సొల్లేటి పాండురంగ చారి, బైరగోని రమేష్, గంగాపురం శంకర్, పల్లెపు రవి,బట్టే సంతోష్ కుమార్, మోటి మహేష్, కేసుదాసు,ఉదయం ఉపేందం పాల్గొన్నారు.

# పేదోడింట కష్టాలు తీరిన వేళ....

## సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన గురించి ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మ చారి ఆధ్వర్యంలో గ్యాస్ సబ్సిడీ పొందిన అందే సతీష్ గౌడ్ ఇంటికి మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి గ్యాస్ సిలిండర్ అందించి, గ్యాస్ సిలిండర్ కు పూలదండ వేసి, సీఎం రేవంత్ రెడ్డి పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ పులిగిల్ల పూర్ణచందర్ పాల్గొని గ్యాస్ సబ్సిడీ వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఉచిత బస్సు సౌకర్యం ,ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, ఇంటి కరెంటు బిల్లు, గ్యాస్ సిలిండర్ 500 కే అందజేయడం లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. గత ప్రభుత్వం పేదో వారిపై అధిక భారాన్ని మోపి బ్రతకలేని పరిస్థితిని ఏర్పాటు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో ప్రతి ఇంట వెలుగులు నింపుతుంది అని రానున్న ఎన్నికలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ బాలకిషన్, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, దాచేపల్లి నర్సింగరావు, లక్కర్స్ వెంకన్న, గంధమల్లా కిష్టయ్య, కర్రె నరేష్ ,గోలి బుచ్చిరాజు, దాచేపల్లి రాజయ్య ,ఎద్దు హరీష్ ,లక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సందెల రాములు, అట్ల నర్సిరెడ్డి, సిహెచ్ సుధాకర్ రాజ్వరీ సత్తయ్య గంగరబోయిన మహేందర్, గుంటుపల్లి హరినాథ్, ఎల్లారెడ్డి, మల్లయ్య, బాబు , యాదగిరి , బాలమణి ,అందే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి..ఈదులకంటి రవీందర్ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**



మండలం లోని అన్ని గ్రామాల్లోని తల్లిదండ్రులు ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేయించి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఇప్పటికే ఐ.పి.వి చుక్కలు వేయించినా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేపటి పల్స్ పోలియో చుక్కలను విజయవంతం చేయగలరని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల ప్రజలను కోరారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్

- పౌష్టికాహారం అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు
- అంగన్వాడీ కేంద్రాలకు చూడముచ్చటైన డిజైన్
- దివ్యాంగులకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు
- ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రత్యేక విధానం
- మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌష్టికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు ఎన్హెచ్ఎఫ్ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారటం సరైంది కాదని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్ఠికాహారం అసలైన లబ్ధిదారులకు అందుతుందా.. లేదా పక్కాగా అధికారులు పర్యవేక్షించాలని సీఎం సూచించారు. కేవలం రికార్డుల్లో రాసుకొని పౌష్ఠికాహారం దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బయో మెట్రిక్ అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 వేల అంగన్ వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడిటింగ్ వీలుండేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సీఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే శానిటరీ నాప్కిన్స్ వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించి, నాప్కిన్స్ పంపిణీ చేయాలని చర్చ జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్కిన్స్ తయారీ చేయించాలని, అందుకు అవసరమైన యూనిట్లు నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12315 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. మాతా, శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు, ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ను అంగన్వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం సూచించారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4 శాతం, విద్యావకాశాల్లో 5 శాతం, అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్? జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్లోనే వారికి చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ అన్నిట్లో ట్రాన్స్? జెండర్లకు వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ పథకాలన్నీ వారికి వర్తించేలా, వారికి సరైన అవకాశాలు కల్పించేందుకు, సంక్షేమానికి వీలుగా ప్రత్యేక విధానాన్ని తయారు చేయాల్సి ఉందని అన్నారు. శనివారం సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, మాతా శిశు సంక్షేమ విభాగం డైరెక్టర్ క్రాంతి వెస్లీ, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్జెండర్ల సంక్షేమ విభాగం శైలజ, సంబంధిత శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# అభయాంజనేయ విగ్రహం స్లాబ్ ప్రారంభం

## మిర్యాలగూడ నియోజక వర్గ యువ నాయకులు ఎన్బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం రామచంద్రగూడెం వై జంక్షన్ వద్ద మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యములో శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం మరియు శ్రీ అభయాంజనేయ స్వామి వారి 54 అడుగుల విగ్రహ నిర్మాణ మొదటి శ్లాబ్ వేయు ఆధ్యాత్మిక కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజక వర్గ యువ నాయకులు, ఎన్బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్



నల్లమోతు సిద్ధార్థ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించే ప్రక్రియలో పాల్గొన్నారు. కార్యక్రమములో మాజీ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, వాసవి క్లబ్ రాయపూడి



భవానీ, కౌన్సిలర్లు సురేకారపు ఉదయ భాస్కర్, కర్ణే గోవింద రెడ్డి, తిరుమలగిరి వజ్రం, అమృతం సత్యనారాయణ, చీదళ్ళ శ్రీనివాస్, నాయకులు వేముల దుర్గారావు, పగిడిమర్రి నాగేంద్రచారి, గొంగటి సైదిరెడ్డి, అశోక్, మన్నెం లింగా రెడ్డి, రేపాల రమేష్, అల్లానీ రమేష్, వింజం శ్రీధర్, పద్మశెట్టి కోటేశ్వర రావు, తెడ్ల జవహర్ బాబు, కడియం సైదులు, కర్నాటి రమేష్, కునాల గోపాలకృష్ణ, వినయ్, పాలారపు సత్యనారాయణ, నూనె రవికుమార్, బాబు రావు, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం, 3 మార్చి 2024
పేజీలు : 8

## గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



వార్త 2లో

# మిషన్ భగీరథ నీరందేలా చూడండి..బి.లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో ఏ గ్రామానికి సక్రమంగా మిషన్ భగీరథ తాగు నీరందడం లేదని, అధికారులు బాధ్యతగా పని చేయాలని ప్రాదేయ పడ్తూనే, తగు చర్యలు ఉంటాయాని మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నూకల సరళ హనుమంతరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహిం చారు. ఏ గ్రామంలోనైనా భగీరథ తాగు నీళ్లుస్తున్నాయా ఏఇలు జయంత్ రెడ్డి, వెంకట్ రెడ్డిలను అడిగితే నీళ్లు నమిలారు. వేసవి కాలం వస్తున్నందున గ్రామాలలో నీటి ఇబ్బంది రాకూడదని, నీటి సమస్యలు ఉంటే వాట్సాప్ గ్రూప్ తయారు చేసి ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి వచ్చినట్లైతే వాటిని వెంటనే పరిష్కరి ంచాలని వాటర్ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. గ్రామపం చాయితీ ప్రత్యేక అధికారులకు పంచాయితీ కార్యదర్శులకు వారి వారి గ్రామాలలో త్రాగునీటికి అవసరమగు...మిగతా 2లో





## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

వార్త 8లో



## వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో మరింత మేధాశక్తి.. ఎం.విఠల్.

వార్త 8లో

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్


**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయ ంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సరఫరా శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ముఖ్యమంత్రి వ్యవహారాల సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మువ్వ విజయ్ బాబు, వారితో పాటుగా శేరిలింగంపల్లి కి చెందిన ఎం. రఘునాథ్ యాదవ్ , ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు.



## పసుపు పచ్చ పూలతో ఆహ్లాదాన్ని పంచుతున్న పూల చెట్టు..

దుండిగల్ పురపాలక కార్యాలయం వెళ్లే దారిలో మిడిల్ డివైడర్ల లపై హరితహారం మొక్కలు, ఉద్వాసనతో గోల్డెన్ ట్రీపెంట్ అనే చెట్టు ఎంతగానో విరిగే పూసిన పూలతో ఆకట్టుకుంది ఈ మొక్క చెట్టుకు. ఆకు కూడా లేదు మొండి బారిన కొమ్మలపై విరబూసిన. పసుపు పచ్చ పూలతో ఆహ్లాదాన్ని పంచుతున్న ఈ పూల చెట్టు. ఉద్యవాని కె. వెన్నె తెస్తుంది. దుండిగల్ పురపాలక కార్యాలయానికి వచ్చే



ప్రజలు ఈ చెట్టు దగ్గర ఆగి మరి చూసి. పూల చెట్టును మురిసిపోతున్నారు..

( మేడ్చల్, అక్షిత బ్యూరో : )

## దీపా దాస్ మున్షీని కలిసిన సీనియర్ కాంగ్రెస్ నేత డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి





## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

వార్త 2లో

# దీపా దాస్ మున్షీని కలిసిన సీనియర్ కాంగ్రెస్ నేత డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

## మల్కాజ్ గిరి ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీని కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. 40 ఏళ్లుగా తాను కాంగ్రెస్ పార్టీలో ఎన్.ఎస్.యు. ఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశానని దీపా దాస్ మున్షీకి వివరించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో దీపా దాస్ మున్షీ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# మిషన్ భగీరథ నీరందెలా చూడండి..బి. లక్ష్మారెడ్డి



(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనలు వెంటనే అందజేయగలరని తదుపరి వాటిని జిల్లా కలెక్టర్ ద్వారా వెంటనే మంజూరు చేయించే బాధ్యత తనదని హామీ ఇవ్వనైనది, ఇతర శాఖల అదికారులతో సమీక్షా నిర్వహించారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు అమరావతి సైదులు, ఎంపీటీసీలు ఇజ్రాయిల్, అరుణ, రత్నకుమారి, సుజాత,వెంకట రమణ, వెంకటమ్మ, పద్మ, ఆకుమర్తి గణేశ్, కలమ్మ, దర్శ, వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సుజాత, టి.సైదులు, కొ ఆప్షన్ బాషామియా, ఎంపీడీఓ యం.శేషగిరిశర్మ, తహసీల్దార్ ఎన్. హరిబాబు, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్రావు, అలగడప పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఎస్కె మొయిద్, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత, ఎంఎఓ సరిత, ఎఇలు మౌనిక, ఉమా, శారద, విజయలక్ష్మి, ఆదినారాయణ, ఎంఇఓ బాలాజీనాయక్, బిసి హెచ్ఎమ్లు నుస్రత్ అలీ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సిహెచ్.భరద్వాజ్, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, మండల అన్నీ శాఖల అదికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శంభులిగేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారం-చైర్మన్‌గా మేడ నరేందర్ రెడ్డి




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 16 వ డివిజన్ ధంసలాపురం లోని మున్నేటి ఒడ్డున దాదాపు 450 సంవత్సరాల చరిత్ర కలిగిన బాలా త్రిపుర సుందరీదేవి సమేత శంభులిగేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దేవాదాయ శాఖ అధికారిణి సమత నూతన పాలక వర్గం చేత శివుని సన్నిధిలో ప్రమాణ స్వీకారం చేయించారు.పాలకమండలి చైర్మన్ గా మేడ నరేందర్ రెడ్డి డైరెక్టర్లుగా మందడపు లక్ష్మణ్ రెడ్డి సుసర్ల శంభు ప్రసాద్ పొట్ట వెంకటేశ్వర్లు గెంటేల స్వరూప రాణి ఎస్ నాగేంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరు నిలబెట్టేలా అందరి సహకారంతో దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలనీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నర్సింహారావు సాధు రమేష్ రెడ్డి తుపాకుల ఏడుకొండలు మందడపు బ్రహ్మారెడ్డి మందడపు వెంకట్రామి రెడ్డి కణతాల నర్సింహారావు సత్యాల వెంకటేశ్వర్లు ఆకుల అప్పారావు లక్ష్మీనారాయణ గౌడ్ అమర్లపూడి ప్రకాశ్ వెంకటేశ్వరరెడ్డి సత్యనారాయణ రెడ్డి బాల కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మండలంలోని పెర్కవేడు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ విజయలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద,త్రివేణి, మంజుల అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు. దూప తండా అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు ఈ సందర్భంగా ఆమె చైల్డ్ హెల్ప్ లైన్1098, ఉమెన్ హెల్ప్ లైన్181, పోలీస్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్14567, సైబర్ క్రైమ్1930 మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దుబ్బ తండా పంచాయతీ కార్యదర్శి కార్తిక్ మరియు అంగన్వాడి ఉపాధ్యాయులు నాగమణి మంగమ్మ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం బీసీల పక్షపాతి.తెలంగాణ రాష్ట్రంలో బీహార్ మోడల్ కుల గణన అభినందనీయం. దుండ్ర కుమారస్వామి.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కుత్బుల్లాపూర్ లో నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవ భవనాన్ని పరిశీలించిన జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి.బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం సహకరించాలి అని కోరుతూ నాయీ బ్రాహ్మణుల నాయకులు దుండ్ర కుమార స్వామికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తా అని అలాగే తెలంగాణ ప్రభుత్వం బీసీల అభివృద్ధి కి కట్టుబడి ఉంది అని తెలిపారు . ఇటీవల తెలంగాణ రాష్ట్రం కుల గణన కి చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారుఅని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. బీహార్ కుల గణన తరహా లో మన రాష్ట్రంలో కుల గణన చేయడం అభినందనీయం అని తెలిపారు. 2022 సంవత్సరంలో బీహార్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ కులాల జనాభాను లెక్కించే లక్ష్యంతో కుల-ఆధారిత గణన నిర్వహించింది. ఈ గణన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది, అని జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి తెలిపారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, బీహార్ మోడల్ కుల గణన చేపడతాము అని చెప్పడం అభినందనీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.సిల పక్షపాతి అని కొనియాడారు బీహార్ రాష్ట్రంలో కుల గణన మొదటి దశలో అన్ని జిల్లాల్లో, బ్లాకుల్లో మరియు పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం కుటుంబాల సంఖ్యను లెక్కించి నమోదు చేశారు,రెండవ దశలో గుర్తించిన కుటుంబాలలో వ్యక్తుల కులం, ఉపకులం, సామాజిక-ఆర్థిక వివరాలను 17 ప్రశ్నల ద్వారా డాటాను ఎనుమరేటర్లు సేకరించారు అని దుండ్ర కుమార స్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో కుల గణన ప్రక్రియ సరిలీకృతం చేసి, సంక్షిప్త సమాచార అధ్యయనం తో తెలంగాణ రాష్ట్రం లో ని వెనుక బడిన తరగతుల ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా , రాజకీయంగా మరియు అన్ని రంగాలలో ఎదగడానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ సలహాదారుడు వి వెంకటరమణ, బీసీ దళ్ గ్రేటర్ యూత్ ఉపాధ్యక్షుడు మహేష్, రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణ సంఘం నేతలు ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి వి ఎస్ ఆర్ రవి, తులసీరామ్, యాదగిరి అశోక్ ,మల్లేష్, స్వామి, చిటుకుల రవి, నాగరాజ్, ప్రభాకర్ ,రమణ మల్లేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి (పాలకుర్తి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గృహజ్యోతి పథకాన్ని శనివారం నాడు పాలకుర్తి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి పథకాలు మరెన్నో ఆవిష్కృతం అవుతాయని వాటన్నిటినీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ పథకాలలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి వివిధ శాఖల అధికారులు మండల, పట్టణ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# పోతులూరి విగ్రహ ప్రతిష్ఠ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ విజయ గణపతి కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ సుబ్రహ్మణ్య ఆంజనేయ నవగ్రహ మండప సహిత శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఈనెల 16 నుండి 20వ తారీకు వరకు అత్యంత వైభవంగా జరుపబడును ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిచే హాలో కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు అన్న భీమోజు నాగార్జునచారి, ఆలయ కమిటీ అధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్, ఆలయ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు చేర్యాల వెంకటాచారి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి



గోవర్ధనాచారి కోశాధికారి మండలోజు సైదాచారీ ఉపాధ్యక్షులు సజ్జల రవీంద్రారెడ్డి, సహాయ కార్యదర్శి అనుముల దుర్గాప్రసాద్ మండల అధ్యక్షుడు సిరసనగండ్ల ఈ శ్వర్యాచారి పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయండి.. బాధితుడు ప్రవీణ్ కుమార్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వైద్య సేవల విషయంలో తనకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని బాధితుడు ప్రవీణ్ కుమార్ వేడుకున్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనారోగ్యానికి గురి కాగా రివర్ ఆసుపత్రిలో సంప్రదించానని ఆ సమయంలో స్టంట్లు వేయాలని వైద్యులు సూచించారని స్టంట్ లు వేసి నా వద్ద రూ.3.40 లక్షలు తీసుకున్నారని కొద్ది రోజులకే తిరిగి అనారోగ్యానికి గురికావడంతో వేరే ఆసుపత్రిలో చూపించగా అసలు విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. నేను అసలే నిరుపేదని అప్పులు చేసి మరి డబ్బులు కట్టి వైద్యం చేయించుకున్నానని ప్రతి విషయంలో నాకు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలని అధికారులకు వేడుకున్నట్టు తెలిపారు. నా విషయంలో ఎవరు వెనుక లేరని న్యాయం కోసం మాత్రమే మాట్లాడుతున్నానని న్యాయం చేయకపోయినా పరవాలేదని పేదవాళ్లకు మాత్రం సరైన వైద్యం అందించాలని సూచించారు. మంచి మెరుగైన వైద్యం అందించి పేదలను ఆదుకోవాలని ఆసుపత్రి యాజమాన్యానికి కోరారు. ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ బాధితుడు పక్షాన మాట్లాడినందుకు నాపై కేసు పెట్టేందుకు రివర ఆసుపత్రి యాజమాన్యం పూనుకుందని తెలిపారు. ఢిల్లీ నుంచి డివి రావు అడ్వకేట్ ఫోన్ చేసి బెదిరించారని, దానికి మనస్థాపన చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిపారు. గత 35 సంవత్సరాలుగా విద్యార్థి, %అ% ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నానని ఏనాడు పైసల కోసం పనిచేయలేదని ఆ విషయాన్ని వైద్యులు గుర్తుంచుకోవాలని సూచించారు. అగ్రకులమనే అహంకారంతో కింది స్థాయి కులాలను అణగదొక్కాలని రివర్ ఆస్పత్రి యాజమాన్యం ప్రయత్నిస్తుందని దానికి




భయపడేది లేదని చెప్పారు. ఆస్పత్రిలో ఎంతోమంది రోగులు వైద్య సేవలు పొందారని అందులో చాలామందికి సరైన వైద్యం అందని విషయం తమకు తెలిసిందని చెప్పారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో 130 మందికి స్టంట్ వేసినట్టు చెబుతున్నారని వారి జాబితా మొత్తం వెల్లడించాలని డిమాండ్ చేశారు. కొందరు వైద్యులు వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని వాటిని మానుకోవాలని వైద్యుల పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని, మెరుగైన వైద్యం అందించి పేదల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మచ్చ ఏడుకొండలు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు తిరుమలగిరి అశోక్, ఏమ్మార్పిస్ నాయకులు మొండికత్తి లింగయ్యలు మాట్లాడుతూ రివర్ ఆస్పత్రి అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దేవుడు తర్వాత దేవుడు వృత్తిలో ఉన్న వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా వైద్య సేవలు అందించాలని వ్యాపార దృక్పథంతో చూడవద్దని సూచించారు. ప్రజలకు మంచి వైద్యం అందించే ప్రజల మన్ననలు%శ్రీ% పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు వజ్రగిరి అంజయ్య, కాశి, శ్రీనివాస్, ఉన్నారు.

# మాజీ స్పీకర్ జయంతి వేడుకలలో పాల్గొన్న యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి (పాలకుర్తి)**

బిపాలకుర్తి మండల కేంద్రంలో శనివారం నాడు నిర్వహించిన మాజీస్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్సి రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని శ్రీపాదన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గాదె శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనకు కృషి ..మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అమరుడు గాదె శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గాదె శ్రీనివాసరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని రామచంద్రగూడెం గాదె శ్రీనివాస్ రెడ్డి స్థూపం వద్ద పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ లో ఎర్రజెండా నాయకత్వంలో పేదల పక్షాన అనేక పోరాటాలు సాగించాలని గుర్తు చేశారు. పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని చెప్పారు. పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక ఉద్యమాలు చేసి ఎంతో మంది పేదలకు ఇండస్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నిరంతరం పేద ప్రజల పక్షాన ఉద్యమాలు జరిపి పార్టీ బలోపేతం కు పాటుపడ్డారన్నారు. ఆయన చేసిన ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవినాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, రెమెడాల%శ్రీ% పరశురాములు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, గాదె పద్మ, కోటిరెడ్డి, రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, పి.గోవర్ధన, వెంకట్ రెడ్డి, గోవింద్రెడ్డి, రామారావు,పాపానాయక్, బిక్షం, కె.రమేష్, పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఎంపిడివో ఆపీస్ లో శ్రీపాద రావు జయంతి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**


నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఎంపీడీవో ఎర్రయ్య ఎంపిపి వజ్జా రమ్య లు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి ఆయన సేవలను కోనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొడ్డు బొందయ్య ఎపివో సునీత టైపిస్ట్ హుస్సేన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చలకూరి నాగరాజు కార్యాలయ సిబ్బంది హాజరై నివాళులు అర్పించారు.

## హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు చీరల పంపిణీ

అక్షిత న్యూస్ రాయపర్తి(తొర్రూరు) హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం లోని ఆడపడుచులందరికీ సమ్మక్క సారక్క పండుగ కానుక చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం నాడు తొర్రురు మండలం అమ్మాపురం గ్రామంలో చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి లు పాల్గొని ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు కోర్టు నోటీసులు

## - ఉద్యోగుల భవన స్థలాన్ని కాపాడాలని ఉన్నతాధికారులకు ఉద్యోగుల వినతి


CLAIM: SUIT FOR PERPETUAL INJUNCTION.
PLAINT FILED UNDER ORDER VII RULE 1&2 R/W SEC. 26 of CPC
Description of the Plaintiff:-
The address and description of the Plaintiff herein is the same as shown in the above cause title and for the purpose of service of all summons, notices and court process etc., is that of his counsels M/s. Madem Ramulu, K. Srinivas, N. Suresh, Advocates, Devarakonda.
Descriptions of the Defendants:-
The addresses and descriptions of the Defendants for the purpose of service of all summons, notices and court process etc., is the same as shown in the above cause title.
The Plaintiff humbly submits as follows:-
1) The Plaintiffs humbly submit that, the plaintiff no.1 herein is the absolute owner and possessor of the Open Plot in Block No.7, admeasuring an area of 44.44 Sq. Yards in Sy no. 480AA5 situated at Nampally Village and Mandal, Nalgonda District, having purchased the same through a Regd. Sale Deed bearing document no. 20545/2019, dated: 25-11-2019, from its lawful owner and possessor Kasturi Chandraiah. Since from the date of acquiring the plaintiff is in peaceful possession and enjoyment of the said acquired property as absolute owner till today. The said Open Plot is the subject matter of present suit and the same is more fully described in the suit schedule "A" property.
2) The Plaintiffs humbly submit that, the plaintiff no.2 herein is the absolute owner and possessor of the Open Plot in Block No.7, admeasuring an area of 45 Sq. Yards in Sy no. 480AA5 situated at

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఉద్యోగ నాయకులు గేర నర్సింహ కత్తి కృష్ణారెడ్డి సిలువేరు నారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల 360 చదరపు గజముల స్థలమును 30 సంవత్సరాల క్రితం ఉద్యోగ ఉపాధ్యాయులు కొనుగోలు చేయడం జరిగిందని దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు గ్రామపంచాయతీ ఆస్తులు రిజిస్టర్లో కూడా నమోదు చేయడం జరిగిందని అట్టి స్థలానికి సంబంధించి 2014 లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు గాలెంక గురుపాదం ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు నెంబర్ 41062, తేదీ:13-11-2013 జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అప్పటి నాంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, కె. జయకర్ లేఖ- నెంబర్. 5/2015, తేది.16.03.2015. ప్రకారం ఉద్యోగ, ఉపాధ్యాయుల భవనం 150 చదరపు గజముల స్థలం ఉన్నదని ధృవీకరించి ఇవ్వడం జరిగింది. 360 చదరపు గజాల స్థలము ఉద్యోగ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీకి అప్పజెప్పినట్లు రికార్డులు ఉన్నాయి అయినా కానీ అప్రజాస్వామికంగా కొంతమంది భూకబ్జాదారులు అన్యాయంగా అక్రమంగా తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి కోర్టు నుండి మాకు నోటీసులు పంపించడం జరిగిందని అలాంటి నోటీసులకు మేము భయపడమని వారు స్పష్టం చేశారు. నాంపల్లి మండలంలో ఉన్న అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయ మీడియా అన్ని ప్రజాసంఘాల వారికి ఆ భూమి చెందుతుందని అది ఏ ఒక్కరి కోసం కాదని అక్రమంగా దోచుకుంటున్న భూకబ్జాదారులను ఎదిరించడానికి మండలంలో ఉన్న అన్ని ఉద్యోగ సంఘాల వారు రాజకీయ పార్టీల వారు మీడియా మిత్రులు యువకులు మేధావులు మాకు సహకరించాలని వారు కోరారు. త్వరలోనే ఈ భూమికి సంబంధించిన న్యాయ విచారణ నాంపల్లి ప్రజాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జరుగుతుందని నిజా నిజాలు బయటపడతాయని కొంత మంది భూకబ్జాదారులు మమ్ముల్ని దుర్భాషలాడుతున్నారని వారికి నోటికి వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని వారికి తగిన కాలంలో గుణపాఠం చెప్తామని ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వ అధికారులే కాపాడాలని, లేకుంటే అలాంటి వారి పైన మేము కూడా కేసులు పెట్టి కోర్టుకు వెళ్తామని ఎలాగైనా న్యాయపోరాటం చేసి తమ ప్రభుత్వ భవన స్థలాన్ని కాపాడుకుంటామని వారన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**

(దేవరుప్పుల) పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం నాడు దేవరుప్పుల మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.







మండలంలోని రామచంద్రా పురం చౌడూరు రాబోజి గూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# మల్లన్న గుట్ట చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ గా ఏ నాగిరెడ్డి





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లోని నిదానపల్లి గ్రామం లో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మల్లన్న గుట్ట ఉత్సవ కమిటీ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్గా ఏ నాగిరెడ్డిని నియమించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి స్వామివారి లగ్న నిశ్చయము కావించి మల్లికార్జున స్వామి అనుమతి అధికారికంగా తీసుకోబడింది. ఈ లగ్న నిశ్చయ కార్యక్రమం బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి , చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఏ నాగిరెడ్డి, ఆలయ పూజారి శశిదర్ దీక్షితులు ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగింది. అనంతరం పురోహితులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పవన్ వాల్మీకి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గట్టిఇప్పలపల్లి గ్రామ యువ నాయకుడు పవన్ వాల్మీకి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘర్షణలో కత్తితో దాడి...ఒకరికి తీవ్ర గాయాలు.

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దామరచర్ల మండలంలోని తాళ్లవీరప్పగూడెంలో శుక్రవారం రాత్రి దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో కత్తితో దాడి చేయడంతో సుద్ధబోయిన శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ కథనం మేరకు సుద్ధబోయిన శ్రీనివాస్ తన కొత్త ఇంటి నిర్మాణం కోసం తీసుకువచ్చిన ఐరన్ ను బజార్లో వేయగా అదే బజారులో సుద్ధబోయిన పున్నయ్య కుమారుడు శ్రీనివాస్ ఐరన్ చువ్వలు అడ్డుగా ఉన్నాయని శ్రీనివాస్ తో ఘర్షణ పడి తాటి ముంజలు కోసే కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108కి సమాచారం అందించడంతో బాధితున్ని హుటాహుటిన మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. బాధితుని భార్య ఎల్లమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. వారి కుటుంబాల మధ్య పాత కక్షలు మనసులో ఉంచుకొని ఈ దాడి జరిగినట్లు గ్రామస్తులు కొందరు పేర్కొంటున్నారు.



# శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని కిష్టపురం క్రాస్ రోడ్డులోని వి ఆర్ గార్డెన్ లో జరిగిన తొర్రురు మండలానికి చెందిన బొమ్మరబోయిన రవి కూతురు వివాహనిశ్చితార్థ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వధించారు. అనంతరం వెలికట్టే గ్రామానికి చెందిన షేక్ ఖాసీం కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు.

# ప్రభుత్వం ఆస్తులకు గండి కొడుతున్న చైర్మన్, కమిషనర్

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 2**



కాసులకు కక్కుర్తి పడి మన చుట్టుపక్కల ఉండి ఘట్కేసర్ ప్రజల కొంపలు ముంచుతున్న చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ నర్సరీని ఖాళీ చేయించి ప్రైవేట్ వ్యక్తికి అప్పగించేందుకు అక్షరాల కోటిన్నరకు డీల్ కుదుర్చుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ నీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన ఒకటో వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ డిమాండ్ చేశారు, ఘట్కేసర్ మున్సిపల్ పరిధి సర్వేనెంబర్ 127/బి లోని 1.39 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ నర్సరీని ఖాళీ చేయించేందుకు కందకట్ల మాధవరెడ్డితో చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ రూ.1.5 కోట్లకు డీల్ కుదుర్చుకొని మున్సిపల్ జెసిపి టాక్టర్లు సహాయంతో సిబ్బందిని వినియోగించి నర్సరీ ఆర్పిని తొలగించి. అందులో ఉన్న మొక్కలను మరో చోటికి తరలించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. నర్సరీ స్థలాన్ని ఖాళీ చేసినందుకు డీల్ ఒప్పందం ప్రకారం డబ్బులు ఇవ్వాలని చైర్ పర్సన్, ఆమే భర్త డిమాండ్ చేసిన ఆడియో సంభాషణ బహిర్గతం అయిన విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వ ఆస్తులను డబ్బులకు కక్కుర్తి పడి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేసిన చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్ కు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేనందున వెంటనే రాజీనామా చేసి నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు, గతంలో మున్సిపాలిటీలో రూ. 3 కోట్లకు పైగా జరిగిన నిధుల గోలుమాల్లో చైర్మన్ హస్తం ఉందని అనుమానం కలుగుతుందన్నారు, ఈ విషయాలపై రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తానన్నారు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి చైర్ పర్సన్ ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.....

# మహాసభల జయప్రదాని కై రెడ్ షర్ట్ కవర్

### -బిజెపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకే విప్లవోద్యమం అవసరం

### -పిసిసి సిపిఐ ఎంఎల్ జాతీయ కార్యదర్శి సుబసుదేవ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా యూనిటీ మహాసభల జయప్రదానికై అరుణోదయ కళాకారులు విద్యార్థి యువజన సంఘాల వాలంటీర్స్ ఖమ్మం నగరంలో రెడ్ కవాతు నిర్వహించారు.ఈ రెడ్ కావాలను పిసిసి ఎంఎల్ కార్యదర్శి సుభాషి దేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవోద్యమాన్ని మరింత ముం దుకు తీసుకెళ్లడానికి ఈ యూనిటీ మహాసభలు ఉపయోగపడతాయని ఈ మహాసభల నుండి దేశంలో విప్లవద్యమాన్ని ఐక్యం చేయడం కోసం కృషిని కొనసాగిస్తామని. బిజెపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకు బలమైన విప్లవోద్యమం అవసరమని ఆయన అన్నారు. మహాసభలతో ఖమ్మం గడ్డ ఆతిథ్యం ఇవ్వటం ఎంతో ఆనందమని ఆయన అన్నారు. దేశంలో పెట్టుబడిదారీ సమాజం భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ సమాజంగా మారిందని అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ సమాజంతో కార్మిక వర్గాన్ని ఆర్గనైజ్ చేసి నిర్మాణాత్మక పోరాటం చేసి వర్గ పోరాటాలు నిర్మించాల్సిన కర్తవ్యాన్ని కమ్యూనిస్టులు స్వీకరించాలని ఆయన అన్నారు దేశంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విప్లకరమైన మార్పులని కమ్యూనిస్టు పార్టీలు తీసుకోవాలని ఆయన సందర్భంగా సూచన చేశారు. ఆదివారం జరగనున్న బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు ఈ రెడ్ కవత్ సరిత క్లినిక్ బస్ డిపో మయూరి సెంటర్ వైరా రోడ్ మీదిగా గట్టయ్య సెంటర్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు రాయల చంద్రశేఖర్ పుల్లయ్య అశోక్ శిరోమణి అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ గడ్డం లక్ష్మయ్య అంజి ఝాన్సీ మంగతాయ్ కేఎస్ ప్రదీప్ రామకృష్ణ ఆజాద్ శోభ రాకేష్ ప్రేమ్ సింగ్ భరత్ మంద సురేష్ వెంకటేష్ యోగానందం తదితరులు పాల్గొన్నారు కళాకారులు డప్పు వాయిద్యాలతో మార్మోగించారు గిరిజన నృత్యాలు చేస్తూ కవాతుల పాల్గొన్నారు.




# గుడ్ల శ్రీనుకు రెండు ఉద్యోగాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అలగడప గ్రామానికి చెందిన గుడ్ల శ్రీను తెలంగాణ గురుకుల రీక్రుట్మెంట్ బోర్డు ఇటీవల ప్రకటించిన గురుకుల టీచర్స్ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్, తెలుగు పిజిటి వంటి రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సొంతం చేసుకున్నాడు. ఒకవైపు తెలుగు సాహిత్య విద్యార్థులకు పోటీపరీక్షల కొరకు శిక్షణనిస్తూ తాను గురుకుల పరీక్షలకు హాజరై కష్టపడి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు, ఎంఫిల్ పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ. పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదు ర్కొన్న శ్రీను ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ఒకేసా రి రెండు ఉద్యోగాలకు ఎంపికవ్వడం పట్ల వారి కుటుంబ సభ్యులు , మిత్రులు, అలగడప గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1ప్రిలిమ్స్ పరీక్షకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బిసి ఎస్సీ ఎస్టీ ఈబీసీ డిగ్రీ పాసైన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఈనెల 3 నుండి 7 వ తేదీ వరకు నేరుగా బీసీ స్టడీ సర్కిల్ బైపాస్ రోడ్ ఖమ్మం కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని ఈ ఉచిత శిక్షణ ఈనెల 11నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని టెన్త్ ఇంటర్, డిగ్రీ క్యాస్ట్ ఇన్కమ్ ఆధార్ ప్రిలిమ్స్ అప్లికేషన్ ఫామ్ నాలుగు పాస్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఎంపిక విధానం రిజర్వేషన్ డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుంది.మరిన్ని వివరాలకు: 08742-227427, 9573859598,9441 931359 సంప్రదించాలన్నారు.

# మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్ 1 ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు పోటీ పరిక్షల ఉచిత శిక్షణ గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరిక్షల కోసం మైనారిటీస్ అభ్యర్థులకు గ్రూప్స్ లో ప్రతిభ చాటేందుకు ఉచిత శిక్షణ అందించనుంది. ఈ మేరకు తెలంగాణా రాష్ట్ర మైనారిటీల స్టడీ సర్కిల్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసింది.డిగ్రీ పూర్తి చేసుకున్న మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఉచిత శిక్షణ (45) రోజులు ఇవ్వబడును.జిల్లాలోని ఆసక్తి కలిగిన మైనారిటీ (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు బౌద్ధులు, జైనులు, పార్సికులు) అభ్యర్థులు తమ దరఖాస్తులను మార్చి 4 నుండి మార్చి 20 తేది సాయంత్రం 5.00 గంటల లోపు వి.వెంకటాయపాలెం లోని నూతన కలెక్టర్ ఆఫీసు లోని ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయము 2వ అంతస్తు %ూ%-29 నందు సమర్పించాలని కోరారు.అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి ఎంఏ మహమూది ఒక ప్రకటనలో తెలియజేసినారు.


# అధిష్టానాన్ని కలిసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరిన తెలంగాణ ఉద్యమ నాయకుడు మిద్దెల మల్లారెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



చేవెళ్ల పార్లమెంట్ సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఒకవేళ తప్పుకుంటే తాను సిద్ధమే అంటున్న మిద్దెల మల్లారెడ్డి ప్రతిపక్ష పార్టీలైన బిజెపి కాంగ్రెస్ పార్టీలకు దీటైన సమాధానం ఇస్తూ ప్రతినిత్యం ప్రజలలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మిద్దెల మల్లారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లోపార్టీని మోసం చేసి వెళ్ళిపోతున్న లీడర్లకు దీటుగా పోరాటం చేస్తానని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది మలిదశ ఉద్యమ కాలం నుండి టీఆర్ఎస్ పార్టీకి విధేయుడై ఉండి పార్టీ అంటేనే ప్రాణం ప్రజలే దేవుళ్ళు కార్యకర్తలే ఊపిరిగా పార్టీలో ముందుకు దూసుకెళ్తున్న మిద్దెల మల్లారెడ్డి తప్పకుండా భారీ మెజారిటీతో చేవెళ్ల ఎంపీగా గెలిచి చూపిస్తానని తెలియపరుస్తున్నాడు రోజుకు ఒక సిట్టింగ్ ఎంపీ వేరే పార్టీలకు వెళ్ళిపోతున్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో జహీరాబాద్ పార్లమెంటు టికెట్ అయినా గాని చేవెళ్ల పార్లమెంటు టికెట్ అయినా గాని అధిష్టానం ఇస్తే భారీ మెజారిటీతో గెలిచి చూపిస్తానని మరియు గెలిచిన గాని పార్టీకి కట్టుబడి ఉంటాను పార్టీ విధేయుడానై ఉంటాను మన పార్టీలో గెలిచి అన్ని అనుభవించి వేరే పార్టీలోకి వెళ్లే ఆలోచనలు లేనటువంటి ఉద్యమకారులకు అవకాశం ఇచ్చి చూడాలని పార్టీ అధిష్టానాన్ని కోరనున్న మిద్దెల మల్లారెడ్డి

# జాలపల్లి గ్రామ శివారులో ఇసుక డంపును పట్టుకున్న సీఐ శ్రీను



**చేర్యాల(మద్దూరు) మార్చి 02 అక్షిత ప్రతినిధి:**

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుల్మిట మండలం జాలపల్లి వాగు వద్ద కొంతమంది వ్యక్తులు కలసి ఇసుక డంపును ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అమ్మడానికి ఇసుకను నిలువచేసి ఉంచినారని, నమ్మదగిన సమాచారంపై చేర్యాల సిఐ ఎల్.శ్రీను మరియు మద్దూర్ ఎస్ ఐ యునస్.అహ్మద్ అలీ శనివారం వెళ్లి నిలువ చేసిన ఇసుక డంపులను గుర్తించి దూల్మిట్ట మండల తహసీల్దారి కు తదుపరి చర్య గురించి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ చేర్యాల సర్కిల్ పరిధిలోని ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపులు నిలువ చేసిన వారిపై చట్ట ప్రకారము కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ బియ్యాన్ని ,అక్రమంగా రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, నిల్వ ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే, వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఐలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సొంతం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



నేటి పోటీ తత్వంలో ఒక ప్రభుత్వ ఉద్యోగమే సాధించడం కష్టమవుతున్న ఈ రోజుల్లో ఒకేసారి రెండు ప్రభుత్వం ఉద్యోగాలు సాధించి తన ప్రతిభను చాటిన యువకుడు. వివరాల్లోకి వెళితే చిట్యాల మండలము ఉరుమడ్ల గ్రామానికి చెందిన చెరుకు వెంకన్న ఇటీవల కాలంలో విడుదల చేసిన గురుకుల నియామక పరీక్షా ఫలితాలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు జూనియర్ లెక్చరర్,టీజీటీ సాధించడం జరిగింది. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో చెరుకు వెంకన్నకు తల్లిదండ్రులు గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు. వెంకన్న మాట్లాడుతూ నేను రైతు కుటుంబంలో పుట్టి చదువు పట్ల మక్కువ చూపించడంతో మా తల్లిదండ్రులు నాకు చదువు పైన ఉన్న శ్రద్ధను గుర్తించి వారు కష్టపడుతూ నన్ను పై చదువులు చదివించారు. ఈరోజు గురుకులా ఫలితాలలో ఒకే దఫా రెండు ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

# నేడు ఖమ్మంలో ఐఎంఏ హాల్ లో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అరుదైన వ్యాధులపై అవగాహన కలిగివుండాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డీసీజేస్ అధ్యక్షులు సిఇఓ ప్రొ ముత్యాల రామయ్య అన్నారు. నేడు (ఆదివారం) స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ (ఐఎంఏ) లో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఉ. 9.30 గంటల నుండి మ. 1.30 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి సదస్సును రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ వైద్యాధికారులు



నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని నిపుణులతో అరుదైన వ్యాధులపై ఆలోచనలు పంచుకోవడానికి వనరులు సహాయక సేవల గురించి తెలుసుకోవడానికి మంచి అవకాశం లభిస్తుందని ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## కొత్త పాత తేడా లేకుండా అందర్నీ కలుపుకొని ముందుకు పోతం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**



వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చ లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల సమక్షంలో శనివారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరాడు. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మచ్చ లక్ష్మీనారాయణను పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం, కొత్త పాత తేడా లేకుండా అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తామని కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కలిపిస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణను పార్టీలో చేర్చుకున్నానంతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కొత్త పాత తేడా లేకుండా అందర్నీ సమానంగా చూసే పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని పాలకుర్తిలో మేము కాంగ్రెస్ పార్టీలోకి చేరికలకు గేట్లు తెరిస్తే ఇతర పార్టీలు కాలీ అవుతాయి, మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఎంతో మంది ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రెంటల గోవర్ధన్, మచ్చ నరేష్, నిలయ్యా, తదితరులు, పాల్గొన్నారు.



# మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన నిమ్మనగోటి రాములమ్మ శుక్రవారం రోజున గుండెపోటుతో మరణించింది. వారి భర్త సంవత్సరం నుండి పక్షవాతంతో మంచానికే పరిమితం కావడం వలన ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు రేక్కాడితే డొక్కాడని కుటుంబం యొక్క దీనస్థితిని గమనించి ఈరోజు మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసరకులు జరిగిందని ఫౌండేషన్ సభ్యులు మరియు సామాజిక కార్యకర్త వేముల సైదులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కుటుంబానికి మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ లో ఉన్న 950 మంది సభ్యుల సహకారంతో మూడు పోయ్యిరాల మీద నాలుగు అన్నం మెతుకులు ఉడికించాలనే లక్ష్యంతో... కడు బీదరికంతో ఉండి అనుకోని సంఘటనలతో పెద్దదిక్కు కోల్పోయిన వారికి మనం తినే అన్నం ముద్దలో ఒక మెతుకు పేదవారికి సహాయం చేయాలనే దృక్పథంతో.. ముందుకు సాగుతుందని నేటికీ 3000 వేల పైగా బీద కుటుంబాలకు 35 లక్షల




సహాయము ఈ ఫౌండేషన్ లో ఉన్న ప్రతి ఒక్కరి సహకారంతో అందివ్వడం జరిగిందని ఇలాగే నిరంతరం ఇలాంటి ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుందని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నడిగోటి మల్లికా రమేష్ , ఆరూరి దామోదర్ , బేక్కంటి బిక్షం , కుటుంబ సభ్యులు నిమ్మనగోటి సైదులు మమత , రాములు , నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్న పోలీసులు



**చేర్యాల,మార్చి 02 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత దొమ్మాట గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తున్నారని, సమాచారంతోనే శనివారం ట్రాక్టర్ను పట్టుకున్నట్లు చేర్యాల ఎస్ఐ దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుక మరియు పిడిఎస్ రైస్ ను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ రమేష్ తదితరులు ఉన్నారు.

# మాస్టర్లకు ప్రోత్సహకం అందచేసిన హెూప్ ఫౌండేషన్




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

జాతీయ, రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చూపించిన రంగారెడ్డి మాస్టర్లకు హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో నగదు ప్రోత్సహకం అందచేయడం జరిగింది. చందానగర్ పిజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ప్రోత్సహక కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ , రంరాగెడ్డి మాస్టర్స్ అసోసియేషన్ ఆదేయక్షుడు కొండ విజయ్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించధమంలో తమ ఫౌండేషన్ ముందు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పథకాలు సాదించిన వారికి ముఖ్య అతిదిగా హజరై పథకాలు సాదించిన క్రీడాకారులకు నగదు ప్రోత్సహకాలు అందచేశారు. జాతీయ మాస్టర్స్ పోటీల్లో బంగారు పథకాలు సాదించిన జానకి మిత్రా , సుంకర మల్లేశ్వరి, దుర్గా గోపాల కృష్ణన్ ను రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెట్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిద విభాగాల్లో పథకాలు సాదించిన సూమారు 60 మాస్టర్ క్రీడాకారులకు నగదును హెూప్ ఫౌండేషన్ ద్వారా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ నూనె సురేందర్ , ట్రెజరర్ స్వాతిగౌడ్ , చిరంజీవులు, కోచ్ డగ్లస్ . జ్యోతి, శివలీల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేలరాలిన మరో గీతన్న



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సర్నేనిగూడెం గ్రామ నివాసి నీల నరసింహ 62 వయసు వృత్తిలో భాగంగా కల్లుగీయటానికి తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగింది మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది నరసింహ కు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు .ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య సందర్శించి మృతుని కుటుంబానికి తక్షణమే పది లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వారి వెంట జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్ కార్యదర్శి పులి బిక్షం మండల నాయకులు గంగాదేవి అంజయ్య ఆకిటి శ్రీనివాస్ ఉన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని కలిసిన నల్లగండ్ల గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన ఉత్సవ కమిటీ సభ్యులు..గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామం శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన పురం విజేందర్ రెడ్డి ,శ్రీమతి.శోభా , మరమల్ల భాగ్య రావు .శివ కుమార్ .లక్ష్మీ నారాయణ ,.శివ కుమార్ గౌడ్,.రాగం సాయి కుమార్ కి నూతన కమిటీ నియామకపత్రం లను అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..



## -ఎస్సి కార్పోరేషన్ పెండింగ్ రుణాలు విడుదల చేయాలి..కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

2018 నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సి కార్పోరేషన్ రుణాలను కొత్త ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పట్టణ నాయకులు గంగుల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూఎస్సీ కార్పొరేషన్ 2018- 19 2020 -21 లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు వెంటనే విడుదల చేయాలన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రుణం మంజూరి అయినప్పటికీ సబ్సిడీ నిధులు విడుదల చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో కాలం దళితులను మోసగించాలని చూసిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని వెంకటేష్ అన్నారు.లబ్ధిదారులు నిరుద్యో గులు రుణాలు రాక కూలి పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల కు రుణాలు అందితే కొంత మెరుగైన జీవితం గడుస్తుందని,గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వం లోనైన నిధులు సకాలంలో విడుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవలన్నారు.



## సంక్షేమ భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నజి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**

శనివారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో జరుగుతున్న కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణం పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగిందిఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి , బీజేవైఎం సెక్రటరీ పవన్ రెడ్డి మరియు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి..

## – మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జ్యోషి



**అందోలు,అక్షిత ప్రతినిధి :**

గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించి సమగ్రా అభివృద్ధికి కాంగ్రేస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు రమేష్ జ్యోషి అన్నారు. శనివారం అందోలు నియోజ కవర్గ పరిధిలోని వట్పల్లి మండలం నాగులపల్లి గ్రామంలో ఎన్ఆర్ఎజిఎస్ కింద రూ. 10 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కనీస మౌళిక వసతులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కాంగ్రేస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సేవలందుతాయన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా ప్రభుత్వం చేపట్టేందన్నారు. కాంగ్రేస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అధికారంలోకి వచ్చిన అన్ని గ్యారంటీలను అమలు చేసే దిశగా కాంగ్రేస్ ప్రభుత్వం అడుగులు వేసిందని ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలులోకి తీసుకువచ్చిందన్నారు. కాంగ్రేస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమనే విషయం గుర్తుచేశారు. కార్యక్రమంలో డిసీఎంఎస్ మాజీ చైర్మెన్ నారాయణగౌడ్, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, చంద్రరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాణ య్య, నాయకులు అభిలాష్ గౌడ్, సుధాకర్, శివయ్యస్వామి. వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో మరింత మేధాశక్తి.. ఎం.విఠల్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల మేధాశక్తిని మరింత పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.విఠల్ పేర్కొన్నారు.పాపిరెడ్డి నగర్ లోని రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా ఆహ్వానం మేరకు నేషనల్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఎం.విఠల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమా లు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో వారికంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుం టారని అన్నారు.ఈ సందర్భంగా రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రామచంద్ర పల్గున రావు, స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన పోలీస్ కమిషనర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదివికే వన్నె తెచ్చిన ప్రజల కష్ట సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు.సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషన్ డీసీపీ గణేష్ ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్ ఏఆర్ ఏసీపీలు నర్సయ్య సుశీల్ సింగ్ ఆర్ ఐలు శ్రీశైలం తిరుపతి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# పదకోశం ప్రచురణ అత్యద్భుతం...శైలజా రామయ్యర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామం చూసినా గ్రామదేవతలకు, ఇంటి దేవతలకు, వన దేవతలకు కొదవలేదని, ఆయా జాతరలు పండుగల సందర్భా లలో ప్రజలు మాట్లాడే భాషకు అర్థాలు తెలియజేసే పదకోశాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ ముద్రించడం అభినందనీయమని టూరిజం శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ అన్నారు. ఈరోజు సాయంత్రం రవీంద్ర భారతిలోని టూరిజం కార్యాలయంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ముద్రించిన తెలంగాణ సాంస్కృతిక పదకోశం అనే పండుగలు జాతర్ల పద నిఘంటువును తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖల ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ గారు పాల్గొని ఆవిష్కరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అవసరమయ్యే చారిత్రక ప్రాధాన్యత కలిగిన జాతర్లకు సంబంధించిన సాంస్కృతిక పద కోశాన్ని వెలువరించడం చాలా బాగుందన్నారు. ఈ గ్రంథం ప్రచురించడం ద్వారా మన సాంస్కృతిక పద సంపద రాబోయే తరానికి అందజేయడం ఎంతో ఉపయోగంగా ఉందని, గ్రామీణ ప్రాంత జాతర్లలో పలికే భాషను వ్యవహారిక భాష గానే రాసి, ఇంత మంచి గ్రంథాన్ని ప్రజల్లోకి తీసుకొచ్చిన రచయితలను, గ్రంథ సంపాదకులను అకాడమీ కార్యదర్శి బాలాచారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ సంచాలకులు శ్రీమతి కె. నిఖిల, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి, డాక్టర్ రాపోలు సుదర్శన్, పాల్గొన్నారు.

# మెమొంటోలు అందజేసిన పలువురు



**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 2**

ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్కార్యాలయంలో ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ అధ్యక్షతన ఎంపీడీవో వై అరుణ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు, నూతన ఎంపీడీవో గీతారెడ్డి కి స్వాగతం కార్యక్రమం శనివారం నిర్వహించరు ఇరువురును శాలువాతో మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్ర జంగమ్మ, ఎంపీ ఓ నందకిషోర్, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, రామారావు ముదిరాజ్, గట్టగళ్ళ రవి, కొమ్మిడి శోభా రెడ్డి, కందుల సరళ ముదిరాజ్, బొడ్డు వినోద, కోఆప్షన్ సభ్యులు ఎగ్బాల్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గరిడేపల్లి మండల కేంద్రంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కేంద్రంలో జానేడు పొట్టకూటి కోసం గరిడేపల్లి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు ప్రక్కనే ఉన్న శ్మశాన వాటిక ప్రక్కనే ఉన్న డ్రైనేజీ కాలువ పై ఉన్న బండపై చెప్పులు కుట్టుకుని వృత్తిని సాగిస్తున్న చింతలచెరువు బాబు, పల్లీలను బండిపై పెట్టుకుని జీవనం సాగిస్తున్న నిరుపేద అయిన షేక్ కాషీంబి అను వీరు నిత్యం ఎండలో ఉండి కష్టపడి తమ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు నేడూ వేసవి కాలం వచ్చేసింది కాబట్టి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది అని అందుకోసం వారికి రెండు గొడుగులను అందించనైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎండలో ఉండి చిరు వ్యాపారం సాగిస్తున్న నిరుపేదలకు అండగా నిలిచి లైన్స్ క్లబ్ సేవే లక్ష్యంగా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, మాజీ రీజియన్ చైర్మన్ సుందరి నాగయ్య, క్లబ్ సభ్యులు గంట రంగారెడ్డి, చిత్రం విశ్వనాథ్, చిత్తలూరి సైదులు, ఎలక సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

